# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 21, జూన్ 2024 — 16 పేజీలు




## అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



16లో...

# రైతుకు చిక్కని రేవంత్




- పత్తి విత్తనానికి భారీ డిమాండ్
- కంది విత్తనాలది అదే పరిస్థితి
- బ్లాక్‌లో తప్ప మార్కెట్‌లో దొరకని కొన్ని రకాల విత్తనాలు
- రేవంత్ పత్తిరకం ప్యాకెట్‌కు రూ.2500 వరకు డిమాండ్
- ఈ ఏడాది రైతన్నలకు విత్తన భారం



నల్గొండ అర్బన్, ప్రభాతవార్త : అదేమిటి ..? రైతుకు చిక్కని 'రేవంత్' అని చూసి ఆశ్చర్యపోతున్నారా ..? మీరు చదువుతున్నది నిజమే కానీ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం కాదండోయ్ ... 'రేవంత్' పేరుతో ఉన్న పత్తి విత్తనం ఇప్పుడు మార్కెట్‌లో కూడా ఎక్కడా దొరకడం లేదు. దీనికి ఎంత డిమాండ్ ఉందంటే ప్రభుత్వం నిర్ధారించిన ధరకు కొన్ని రెట్లు అధికంగా ఇస్తామన్నా ఈ రకం విత్తనం దొరకడం లేదు. పత్తి విత్తనాలు 450 గ్రాముల ప్యాకెట్ ధర రూ.864గా ప్రభుత్వం నిర్ధారించింది. కానీ 'రేవంత్' అనే రకం విత్తన షాపుల్లో దొరకడం లేదు. బ్లాక్ మార్కెట్‌లో మాత్రమే దీనిని అమ్ముతున్నారు. రూ.864లు ఉండే ఈ ప్యాకెట్ ధర ఇప్పుడు బ్లాక్ మార్కెట్‌లో రూ.2500 నుంచి రూ.3వేలు వరకు అమ్ముతున్నారంటే దీని డిమాండ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో వానాకాలం ఆరంభం కావడంతో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వర్షాలు కురుస్తుండడంతో రైతులు దుక్కులు దున్ని విత్తనాలు నాటుతూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి.

2వ పేజీలో...



- రైతుల సంక్షేమానికి పథకాల అమలు
- వ్యవసాయ రంగ అభివృద్ధిపై ఫోకస్
- రైతులు నష్టపోకుండా చర్యలు
- వరి మద్దతు ధర పెంపు పట్ల రైతుల హర్షం

# ధైర్యాన్నిచ్చిన ధర పెంపు

2లో...

ప్రభాతవార్త, సూర్యాపేట: భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. నూటికి 70శాతం వరకు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతాంగాన్ని అభివృద్ధి చేసే దిశగా ఒకవైపు కేంద్ర ప్రభుత్వం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వము సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ రైతుల పురోభివృద్ధికి తోడ్పడుతున్నాయి. రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ పథకం అమలులో భాగంగా ఒక్కొక్క రైతుకు రూ.2000 ఖాతాల్లో జమ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రైతుల సంక్షేమం దృశ్య కేంద్ర ప్రభుత్వము మరో అడుగు ముందుకపసి ఈ వానాకాలం సీజనల్ గాను వరి పంట క్వింటాలకు మద్దతు ధర ప్రకటించింది. గడచిన వానాకాలం సీజన్‌లో చెల్లించిన మద్దతు ధర కంటే అదనంగా రూ.117 పెంచుతూ కేంద్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివిధ పంటలకు సంబంధించి మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వము ప్రకటించి రైతుల ఆశలు చిగురించేలా చేసింది. వరి క్వింటాలకు రూ.117 మద్దతు ధర పెంచగా కంది పంటకు క్వింటాల్‌కు రూ.550 పెంచింది. లోక్సభ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకే కేంద్ర ప్రభుత్వం అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడంతో రైతులు హర్షాతి రేఖాలు వ్యక్తం చేస్తున్నారు.

## మద్యం ప్రియుల జేబుకు చిల్లు



మధ్యపేజీలో...

- గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్‌షాపులు
- మద్యం దుకాణాల సిండికేట్ దందా
- కన్నెత్తి చూడని ఎక్సైజ్, పోలీసు అధికారులు
- మామూళ్ళ మత్తులో ఉంటున్నారని ఆరోపణలు

## కోట్లు కరిగిపోతున్న కొరవడిన అధికారుల పర్యవేక్షణ

- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం
- గాడి తప్పుతున్న అధికార యంత్రాంగం

మధ్యపేజీలో...

# రైతుకు చిక్కని రేవంత్

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యంగా ఈ ఏడాది విత్తనాల ధరలు గత ఏడాది కంటే పెరగడంతో రైతులపై అదనపు భారం పడుతోంది. ప్రభుత్వం పచ్చిరొట్ట విత్తనాలకు మినహా మిగతా విత్తనాలకు సబ్సిడీ ఇవ్వడం లేదు. మరోవైపు ప్రభుత్వం నిర్ధారించిన ధరలకు ఎక్కడా నాణ్యమైన విత్తనాలు దొరకడం లేదు. జిల్లాలో అధికంగా సాగు చేసే పత్తికి సంబంధించిన కొన్ని రకాల విత్తనాలు మార్కెట్‌లో దొరకడం లేదు. బ్లాక్ మార్కెట్‌లో వీటి ధరలు ఆకాశన్నంటుతున్నాయి. 'రేవంత్' పేరుతో ఉన్న పత్తి విత్తనం ఇప్పుడు మార్కెట్‌లో ఎక్కడా దొరకడం లేదు. దీనికి ఎంత డిమాండ్ ఉందంటే ప్రభుత్వం నిర్ధారించిన ధరకు కొన్ని రెట్లు అధికంగా ఇస్తామన్నా ఈ రకం విత్తనం దొరకడం లేదు. పత్తి విత్తనాలు 450 గ్రాముల ప్యాకెట్ ధర రూ.864గా ప్రభుత్వం నిర్ధారించింది. కానీ 'రేవంత్' అనే రకం షాపుల్లో దొరకడం లేదు. గత ఏడాది ఈ రకం విత్తనం సాగు చేసిన వారికి అధిక దిగుబడులు రావడంతో ఈ విత్తనానికి విపరీతమైన డిమాండ్ వచ్చింది. అలాగే బౌన్సర్ ఆధ్య అనే పత్తివిత్తన రకాలకు కూడా మార్కెట్‌లో భారీగానే డిమాండ్ ఉంది. వీటిని కూడా రూ.1500 నుంచి రూ.2వేలు వరకు బ్లాక్‌లో విక్రయిస్తున్నారు. రేవంత్‌తో పాటు మిగతా కొన్ని పత్తి రకాలకు డిమాండ్ ఉండడంతో మార్కెట్‌లోకి వీటి పేరుతో నకిలీ విత్తనాలు కూడా వస్తున్నాయి. ఇటీవల అధికారులు నకిలీ విత్తనాలు పట్టుకున్నారు. వీటిని ప్యాకెట్ రూ.2వేల చొప్పున విక్రయిస్తున్నారని తెలియడంతో అధికారులు దాడులు నిర్వహించి వీటిని అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశారు. జిల్లాలో కూడా నకిలీ పత్తి విత్తనాల బెడద అధికంగా ఉంది.

**ఆశ నిరాశే**

అలాగే జిల్లాలో కంది సాగు చేసే రైతులు కూడా ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నారు. కందిలోని కొన్ని రకాల విత్తనాలకు అధిక డిమాండ్ ఉండడంతో బ్లాక్ మార్కెట్‌లో వీటిని విక్రయిస్తున్నారు. డిమాండ్ ఉన్న కొన్ని రకాల విత్తనాలకు నకిలీ బెడద తప్పడం లేదు. కందిలో ఆశ అనే రకానికి మంచి డిమాండ్ ఉంది. గత ఏడాది గల నాలుగు కిలోల ఈ విత్తన ప్యాకెట్ ధర రూ.440 కాగా ప్రభుత్వం నిర్ధారించింది. ఈ ఏడాది దీని ధర రూ.600లకు పెంచారు. ప్రాథమిక సహాకార కేంద్రాలలో విక్రయించేవారు. నిన్న మొన్నటి వరకు ఇక్కడ అమ్మినా ఇప్పుడు ఇక్కడ కూడా నిల్వలు అయిపోయాయి. దీంతో అయితే బహిరంగ మార్కెట్‌లో ఇదే విత్తనాలను రూ.800ల నుంచి రూ.1200 వరకు విక్రయిస్తున్నారు. గత ఏడాది కందికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో నల్గొండ, దేవరకొండ, నాగార్జునసాగర్, మునుగోడు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఈ ఏడాది ఎక్కువ విస్తీర్ణంలో కంది వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. గత ఏడాది కంది క్వింటాల్ ధర రూ.12వేలు వరకు పలకడంతో రైతులు ఈ వానాకాలంలో జిల్లాలో 4,170 కంది సాగు వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు.

**సన్నాలకు డిమాండ్**

రాష్ట్ర అవసరాల దృష్ట్యా సన్నధాన్యం సాగు పెంచాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సన్నరకాల వరిని సాగు చేసే రైతులకు బస్తాకు అదనంగా రూ.500లు బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించింది. సర్కార్ తాజా ప్రకటనతో ఉమ్మడి జిల్లాలో ఈ వానాకాలం వరి సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే బియ్యం ధరలకు రెక్కలు రావడంతో జిల్లాలో గత వానాకాలం, యాసంగి సీజన్‌లలో వరి సాగు గణనీయంగా పెరిగింది. ఇప్పుడు ప్రభుత్వం సన్నబియ్యం సాగు చేసే రైతులకు అదనంగా బోనస్ ఇస్తామని ప్రకటించడంతో జిల్లాలో సన్నరకాల వరి సాగు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. సాధారణంగా జిల్లాలో వానాకాలం సగటు దాదాపు 5.19లక్షల ఎకరాల్లో వరి సాగుకు జిల్లా వ్యవసాయ శాఖ వానాకాలం యాక్షన్ ప్లాన్ తయారు చేసింది.

**పెరిగిన సాగు**

గత వానాకాలం (ఖరీఫ్)లో రికార్డు స్థాయిలో 4.20లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. అలాగే యాసంగి (రబీ)లో కూడా రికార్డు స్థాయిలో వరి సాగు జరిగింది. రబిలో సాదారణంగా 4.07 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా గడిచిన రబీలో రెట్టింపు స్థాయిలో 4.14లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఈ వానాకాలంలో మరింత వరి సాగు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో సన్న ధాన్యానికి సంబంధించిన వరి ధాన్యాలకు డిమాండ్ మొదలైంది. గత ఏడాది 10 కిలోల సాధారణ వరి విత్తనాల ధర రూ.750 నుంచి రూ.800ల వరకు విక్రయిస్తున్నారు. అదే బీపీటీ, ఆన్ఎన్ఆర్ రకాలు రూ.1100 నుంచి రూ.1200 వరకు విక్రయిస్తున్నారు.

---

# ధైర్యాన్నిచ్చిన ధర పెంపు

**మొదటి పేజీ తరువాయి**

ఇపప్పటికే రాష్ట్రంలో రైతుబంధు, రైతు బీమా, సబ్సిడీపై విత్తనాల పంపిణీ, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, తదితర రైతు సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము అమలు చేస్తుంది. రూ.2లక్షలు రుణమాఫీ కూడా ఆగస్టు 15 లోపు చేస్తామని హామీ ఇచ్చా కసరత్తు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు అర్హుల వివరాలను సేకరిస్తూ జాబితాలను సిద్ధం చేస్తున్నారు. రూ.2లక్షల రుణమాఫీ ప్రకటించిన గడువులోపు మాఫీ చేసి రైతులతో శభాష్ అనిపించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కూడా ధాన్యం ఉత్పత్తి పెరగడంతో అందుకు అనుగుణంగా కొనుగోలను నిర్ణయించిన సమయంలో పూర్తి గావించి రైతులకు ధాన్యం పైకాన్ని చెల్లించారు. రైతుల విషయంలో ఎక్కడ కూడా పొరపాట్లు చేయకుండా వారి సంక్షేమనకై చర్యలు తీసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా రైతులు నష్టపోకుండా ఉండేందుకు ఈ వానాకాలం ధాన్యానికి మద్దతు ధర పెంచడంతో గ్రామీణ ప్రాంతా రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2023-24 సంవత్సరంలో వానాకాలంలో వరి క్వింటాల్‌కి రూ.2,183 చెల్లించచగా ఈ వానాకలం వరి క్వింటాల్‌కు రూ.2,300 చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వరి ఏ గ్రేడ్ క్వింటాల్‌కు రూ.2,203 గడచిన వానాకాలంలో చెల్లించగా ఈ వానాకాలం రూ.2,320 చెల్లించేందుకు నిర్ణయించింది. అదేవిధంగా జొన్న హైబ్రిడ్, రాగి, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, వేరుశనగ, పత్తి, నువ్వులు తదితర పంటలకు మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ధరల పెంపుతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంట క్వింటాలకు మధ్య, పొడవు రకానికి రూ.501 మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం పెంచింది. ఆయకట్టు లేని గ్రామాల్లో ఎక్కువగా మెట్ట పంటల సాగు చేస్తున్నారు. ఆయకట్టు గ్రామాల్లో అధిక శాతము వరి పంట సాగు చేస్తారు. అన్ని పంటలపై ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో రైతుల ఆనందానికి అవధులు లేవు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ వానాకాలం వరి, కంది, పెసర, వేరుశనగ తదితర పంటలను కార్యాచరణ ప్రణాళికను అధికారులు సిద్ధం చేశారు. అందుకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచారు. సూర్యాపేట జిల్లాలో 4,66,300 ఎకరాల్లో ఈ వానాకాలం వరి సాగు లక్ష్యంగా నిర్ణయించారు. 2,34,900 మంది రైతులకు 54,630 క్వింటాళ్ల వరి విత్తనాలను అందుబాటులో ఉంచారు. నల్గొండ జిల్లాలో 5,10,200 ఎకరాలు సాగు లక్ష్యంగా నిర్ణయించారు. 2,34,900 మంది రైతులకు 54,630 క్వింటాళ్ల వరి విత్తనాలను అందుబాటులో ఉంచారు. నల్గొండ జిల్లాలో 5,10,200 ఎకరాలు సాగు లక్ష్యంగా నిర్ణయించారు. 2,93,650 మంది రైతులకు 71,020 క్వింటాళ్ల వరి విత్తనాలను అందుబాటులో ఉంచారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,91,776 ఎకరాలు సాగు లక్ష్యంగా నిర్ణయించారు. 1,60,678 రైతులకు 41,013 క్వింటాళ్ల వరి విత్తనాలు అందుబాటులో ఉంచారు. ఈ వానాకాలం ఎక్కువ శాతం మంది రైతులు సన్న విత్తనాలను సాగు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వము క్వింటాలకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించటంతో సన్న విత్తనాల సాగుపై రైతన్న దృష్టి సారించారు. నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా ప్రభుత్వము టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిఘా పెంచడంతో నకిలీ విత్తనాలను నియంత్రించగలిగారు. దీంతో రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టారు. వర్షాలు కురిస్తే వ్యవసాయ పనులను ముమ్మరం చేసి ఆశించిన పంట దిగుబడి సాధించే దిశగా రైతులు ముందుకు సాగుతున్నారు. అదునులో వరి నాట్లు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. వరుణ దేవుడు కరుణిస్తే రైతులు ఆశలు చిగురించనున్నాయి. కొందరు రైతులు వర్షాలను నమ్ముకోకుండా వ్యవసాయ బోర్లను నిర్మాణం చేస్తున్నారు. వర్షాలు కురవకపోతే ఇబ్బందులు పడతామని ముందస్తుగా గుర్తించి రైతులు ప్రత్యామ్నాయ నీటి వనరులను ఏర్పాటు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గత సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్‌లో తీవ్ర వర్షాభావం పరిస్థితుల కారణంగా నష్టపోయిన రైతులు ఈ ఏడాది ముందుగానే మేల్కొన్నారు. మద్దతు ధర పెంపుతో కందిపై 59శాతం మొక్కజొన్నపై 54శాతం మినుములుపై 52 శాతం, సజ్జలపై 77శాతం ఆదాయం వస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. మిగిలిన పంటలపై కూడా ఆదాయం వస్తుందని భావించిన కేంద్ర ప్రభుత్వం వివిధ రకాల పంటల మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత తరుణంలో వ్యవసాయము భారంగా పరిణమించినప్పటికీ రైతులు మాత్రం నమ్ముకున్న వృత్తిని వదులుకోలేని పరిస్థితి నెలకొంది. కష్టమైన నిష్టూరమైన నమ్ముకున్న వృత్తిలో భరించక తప్పదని రైతులు అంటున్నారు. ముందు ముందు రైతుల సంక్షేమానికి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

---

## ఫెర్టిలైజర్ ఎరువుల షాపుల ఆకస్మిక తనిఖీ

**కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు**

**మండల ప్రత్యేక అధికారి బిక్షపతి హెచ్చరిక**



**మాడ్గులపల్లి ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, కల్తీ విత్తనాలను విక్రయించి మోసాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి బిక్షపతి అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదా నాయక్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ దుకాణాల్లో విత్తన స్టాక్ రిజిస్టర్లు, రసీదులు ఇన్ వాయిస్ తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వ లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల రసీదులను తీసుకుని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. బీటీ-3 పత్తి విత్తనాలకు ప్రభుత్వ అనుమతి లేదని, ఆ విత్తనాలను విక్రయించిన సాగుచేసిన చట్టరీత్యానేరమని, అనుమతిలేని విత్తనాలను విక్రయించినట్లయితే వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఫర్టిలైజర్ డీలర్లు ఎరువుల విక్రయాలను ఈ పాస్ విధానంతో మాత్రమే కొనసాగించాలని, ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని, లేనిచో ఎరువుల దుకాణ యజమానులపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

**అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్**



**తుంగతుర్తి, జూన్ 20 ప్రభాతవార్త:** అఖిల భారత రైతు కూలీ సంఘం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తుంగతుర్తి తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు నిర్మలకి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర రైతు వ్యతిరేక విధానాల మూలంగా నేడు రైతాంగ పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని అలాగే ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాలను అరికట్టాలని అందుకు బాధ్యులైన వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టాలని రైతులకు సరిపడినన్ని ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు సబ్సిడీలపై అందించాలని వ్యవసాయ రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని పంటల గిట్టుబాటు ధరను ముందే ప్రకటించాలని సీ2ప్లస్50 స్వామినాథ సిఫారసు చేయాలని పంటల గిట్టుబాటు ధర ఎంఎస్‌పి చట్టాన్ని అమలు చేయాలని ఫజల్ బీమా రైతు పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని అన్ని రకాల పంటలపై రూ.500 బోనస్‌ను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని వివిధ రకాల రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కారం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యాక్షులు పొలేబోయిన కిరణ్, ఎస్‌డిఎల్‌సి నాయకులు తడకమల్ల సంజీవ్, చిప్పలపల్లి మధు, జిలకర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర పెంపుపై హర్షం



**తుంగతుర్తి, జూన్ 20 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరను పెంచడం హర్షనీయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. గురువారం తుంగతుర్తి నియోజకవర్గంలో కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రాకముందు వరికి క్వింటా ధర రూ.1400 ఉంటే మోదీ రాకతో నేడు రూ.2300కు చేరిందని రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రైతు ఆదాయం రెట్టింపు చేయడం నరేంద్ర మోదీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. మోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఇచ్చిన మాట ప్రకారం మూడవ సారి మోదీ అధికారంలోకి రాగానే కిసాన్ సమాన్‌నిధి డబ్బులు విడుదల చేయడం రైతులకు మద్దతు ధర పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య, కత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జానా జన్మదిన వేడుకలు





*హాలియా, ప్రభాతవార్త, జూన్ 20:*

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం హాలియ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచి పెట్టారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రరెడ్డి, జెడ్‌పీటీసీలు ఇరిగి పెద్దులు, నందికొండ రామేశ్వరీమట్టారెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మాలే అరుణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్, ఇరిగి కృష్ణ, మిట్టపల్లి వాసులు, జూలకంటి అప్పారెడ్డి, రావుల రాంబాబు, రాజేందర్‌రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, చామల సువర్ణరెడ్డి, చింతలచెర్వురంగమ్మ,కటకం జయమ్మ, నామని సుధాకర్, పొదిల కృష్ణ, చీదళ్ల లింగయ్య, వీరమళ్ల కృష్ణయ్య, కొండూరు శోభన్‌బాబు, వడాల లక్ష్మయ్య, ముజ్జా శ్రీహరి, రిక్కల కొండారెడ్డి, చల్లా మట్టారెడ్డి, జూపల్లి శ్రీనివాస్, మర్ల చంద్రారెడ్డి, బోనూతల నరేందర్, ప్రసాద్‌నాయక్, గౌస్, పాంపాటి శ్రీనివాస్,నెర్మటి వెంకట్‌రెడ్డి, డాక్టర్ పాండునాయక్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జానాకు శుభాకాంక్షల వెల్లువ:** మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన సందర్భంగా హాలియాకు చెందిన పలువురు హైదరాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి జానాకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారి చేత బారీ కేక్ కట్ చేయించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మున్సిపాల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి, జిల్లా రైస్‌మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, రామాలయం చైర్మన్ మేడపల్లి మోహన్‌రావు, మలిగిరెడ్డి రామాంజిరెడ్డి, చెరుకూరి కిరణ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, సాగర్ రాంబాబు, రామకృష్ణరెడ్డి, రావుల శ్రీనివాస్, వేణు, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు మంజూరుకై ఎమ్మెల్యే కుంభంకు వినతి

*బీబీనగర్, జూన్ 20 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రాముని గుండ్లతండా పరధిలోని గనేగాని తండా నుంచి కోట్ల తండా వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు బానోతు గోపి నాయక్ గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా గోపి నాయక్ మాట్లాడుతూ సుమారు 500 మీటర్ల సిఇ రోడ్డు అవసరం ఉండగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్

*బీబీనగర్, జూన్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో 2024-25 విద్యా సం.రానికి గాను 4వ తరగతి ప్రవేశాలకు బీబీనగర్ మండల స్థాయి సెలెక్షన్స్ ఈ నెల 22న ఉదయం 10 గంటలకు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల నందు ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో సెలెక్షన్ కమిటీ కన్వనర్ ఇఈటి సంగీత ఆద్వర్యంలో ఎంపిక జరుగనుంది. ఆకస్తి గల విద్యార్థినీ, విద్యార్థులు వయస్సు ధృవీకరణ పత్రాలు, 3వ తరగతి స్టడీ సర్టిఫికేట్లు, 5 పాస్ ఫోటోలు వెంట తీసుకుని శారీరక సామర్థ్య పరీక్ష పోటీల్లో పాల్గొనాలని కోరారు. ఈ పోటీల్లో ఉత్_మ ప్రతిభ కనపర్చిన విఆ్యర్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 4వ తరగతిలో చేరబోయే వారు తేదీ 1.09.2015 నుంచి తేదీ 31.08.2016 మధ్యలో జన్మించిన వారై ఉండాలన్నారు. ప్రవేశం పొందే నాటికి 2023-24 విద్యా సంవత్సరంలో 3వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. పూర్తి వివరాల కోసం ఎంఇఓ కార్యాలయంలో కార్యాలయ సమయాల్లో సంప్రదించి పూరి_ వివరాలు తెలుసుకోవాలని సెలక్షన్ కమిటీ కన్వీనర్ తెలిపారు.

# స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## : టిడిపి నేత బక్కిన నర్సింహులు

*చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోగా గ్రామ గ్రామాన టిడిపిని మరింత బలోపేతం చేసి అధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు పాటుపడాలని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కిన నర్సింహులు అన్నారు. మండలంలోని అల్లాపురం, పీపల్‌పహాడ్, డి.నాగారం, కొయ్యలగూడెం గ్రామాల్లో టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ కుందారపు కృష్ణమాచారి, నియోజవకర్గ ఇంచార్జీ, మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్యతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక స ంస్థల్లో బలమైన అభ్యర్థులను నిలిపేందుకు ఒక్క తాటిపైకి వచ్చి ఎంపిక చేయాలన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో సైతం టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అల్లాపురం టిడిపి అధ్యక్షుని గా సింగిరెడ్డి సురేందర్‌రెడ్డి, పీపల్‌పహాడ్ అధ్యక్షునిగా నూనె వెంకటేశం, డి.నాగారం గౌరవ అధయ క్షునిగా జక్క మోహన్‌రెడ్డి, అధ్యక్షునిగా ఉపేంద్ర చారి, కొయ్యలగూడెం అధ్యక్షునిగా బోనగిరి కుమార్‌లను నియమించారు. అనంతరం నాగారంలో బింగి అంజయ్య స్మారక స్తూపానికి పూల మలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు, పాశం రఘుపతి, గోవిందాచారి, యాట వెంకటేశం, సుంకరి జంగయ్య, తడక కోటేశ్వర్, కృష్ణ, తేజ, సిలివేరు రాజు, సుబ్బారావు, రాంరెడ్డి, గట్టు లింసగ్వామి, బింగి మహేష్, కుడికాళ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో పార్య పుస్తకాల దందాను అరికట్టాలి

*చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త*



కార్పోరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులను నిర్ణయించి పేద ప్రజలను ఉన్నత విద్యకు దూరం చేస్తుందని ఎన్ఎస్‌యుఐ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ రాచకొండ భార్గవ్ ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం డొనేషన్లు, అడ్మిషన్లు, స్టేషనరీల పేరా అధిక ధరలకు పార్య పుస్తకాలను విక్రయిస్తూ మోసం చేస్తున్నారన్నారు. ఈ విషయాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పేదలను దోపిడికి గురి చేస్తున్న యాజమాన్యం పై తగు చర్యలు తీసుకుని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు బోయ నవీన్, మున్సిపల్ నాయకులు ఎర్ర శ్రీధర్, ఎర్ర శ్రావణ్, ఎండి.ముజాహిద్, డాకోజు అజయ్‌కుమార్, నాగులవంచ సాయికుమార్, మధు, శివ, శ్రీకాంత్ తదితరులున్నారు.

# మానవత్వం చాటుకున్న చౌటుప్పల్ పోలీసులు

## గుండెపోటుకు గురైన వ్యక్తిని ఆస్పత్రికి తరలింపు

*చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ లారీ డ్రైవర్ విధి నిర్వాహణలో గుండెపోటుకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమండ్రికి చెందిన లారీ డ్రైవర్ కొవ్వూరు అర్జున్‌కుమార్ తన తండ్రి వెంకటరమణతో కలిసి హైద్రాబాద్‌కు వెళ్తున్నారు. చిట్యాల వద్దకు రాగానే నారాయణ తీవ్రమైన చాతినొప్పికి గురయ్యారు. చౌటుప్పల్‌లోని తంగడపల్లి రోడ్డు వద్దకు ఉదయం 2.30 నిమిషాలకు చేనేకున్నారు. అదే సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న బ్లూ కోర్టు సిబ్బంది అర్జున్‌కుమార్, వెంకటేశంలను సదరు లారీ డ్రైవర్ విషయం తెలియపర్చాడు. వెంటనే ఆ వ్యక్తిని తమ వాహనంపై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డ్యూటీలో ఉన్న వైద్యులు గుండెపోటు లక్షణాలు ఉన్నాయని, మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ఆస్పరతికి తరలించాలని సూచించారు. వెంనటే ఆస్పత్రి సిబ్బంది సహాయంతో అంబులెన్స్‌లో హైద్రాబాద్‌కు తరలించారు.కాగా తన తండ్రి ప్రాణాలను కాపాడిన పోలీసు సిబ్బందికి నారాయణ కుమారుడు అర్జున్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. సహాయం చేసిన పోలీసులు మాట్లాడుతూ తమకు నిత్యం సిఐ అశోక్‌రెడ్డి రోల్ కాల్స్‌లో ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ గురించి వివరిస్తారని వివరించారు.

# ఐసెట్, బిఎడ్ ప్రవేశ ఫలితాల్లో మాతృశ్రీ విద్యార్థుల ప్రతిభ

*చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త*




చౌటుప్పల్‌లోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన గుండు నిఖిత ఇటీవల వెలువడిన ఐసెట్ ప్రవేశ ఫలితాల్లో 85వ ర్యాంకు సాధించగా, సయ్యద్ అమీషా బేగం బిఎడ్ ప్రవేశ ఫలితాల్లో 282వ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభను కనపర్చారు. కాగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీలను కళాశాల ప్రిన్సిపల్ బి.మహేందర్‌రెడ్డి, అద్యాపక బృందం అభినందిస్తూ ఘనంగా సత్కరించారు.

# కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 20 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలంకు చెందిన 37 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరు అయిన చెక్కులను గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, ఎడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, తహశీల్దార్ కృష్ణ, ఎంపిటిసిలు బచ్చనగోని గాలయ్య, ఈసం యాదయ్య, వసంత తదితరులున్నారు.

# విద్యార్థుల నమోదును పెంచాలి

*నడిగూడెం,జూన్20, ప్రభాతవార్త :*



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమోదును పెంచాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి జానపాటి కృష్ణయ్య కోరారు. గురువారం కళాశాలను తనిఖీ చేసిన అనంతరం లెక్చరర్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆదేశించారు. ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని అందుకు అనుగుణంగా విద్యార్థుల సంఖ్య పెంపుతో పాటు మెరుగైన ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. వృత్తి విద్యాకోర్సుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ఉపాధి అవకాశాలు వినియోగించుకునేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి, లెక్చరర్‌లు పాల్గొన్నారు.

# నులి పురుగుల రహిత సమాజానికై కృషి చేయాలి

*నడిగూడెం,జూన్20, ప్రభాతవార్త :*



నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 19 సంవత్సరాలు నిండిన విద్యార్థులందరికి గురువారం అల్బెండజోల్ టాబ్లెట్‌లను అందించినట్లు వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బాలికలకు అల్బెండజోల్ టాబ్లెట్‌లను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. నులిపురుగుల రహిత సమాజానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమం ఆవశ్యకతను తెలిపారు. ఈ టాబ్లెట్‌లు వేసుకోకపోతే విద్యార్థుల్లో రక్తహీనత సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వ్యాధుల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, డాక్టర్‌లు రత్నమేరి, శ్రావణి, శైలజ, కళావతి, విజయకుమార్, మహేష్, కృష్ణమూర్తి, శ్రీదేవి, విజయ, మంజుల, మహేశ్వరి, రమాదేవి, రమ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

*అనంతగిరి ప్రభాతవార్త:*

నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం అనంతగిరి మండల కేంద్రంలో అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, ఎంపీపీ చందూరి వెంకటేశ్వర్లు, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి నాయక్, అనంతగిరి మాజీ సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు, గౌరవ సభ్యులు బాపూజీ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు నాగుల్ మీరా, చన్నుపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ తహసిల్దార్‌గా హేమలత

*నడిగూడెం,జూన్20, ప్రభాతవార్త :*



స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌గా హేమలత నియామకమైనట్లు తహసిల్దార్ హేమమాలిని తెలిపారు. గురువారం ఆమె పదవి బాధ్యతలను చేపట్టారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన హేమలతను కార్యాలయం ఉద్యోగులు అబినందించారు. మఠంపల్లి మండలం నుంచి బదిలీపై ఆమె ఇక్కడికి వచ్చారు.

# అన్నదానం

*నడిగూడెం,జూన్20, ప్రభాతవార్త :*



రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను స్థానికంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో అన్నదానం చేపట్టారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పిల్లంచర్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కాసాని వెంకటేశ్వర్లు, గుండు మహేందర్, వెంకటనారాయణ, విజయ్, దున్న శ్రీనివాస్, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. పలువురు మండల నాయకులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి జన్మదినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు.

# నులిపురుగుల నివారణ దినోత్సవం

*అనంతగిరి ప్రభాతవార్త:*



నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో ఒక సంవత్సరం నిండిన పిల్లలు మొదలుకొని 19 సంవత్సరాల వయస్సు గల పిల్లల వరకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతగిరి మండల కేంద్రం ఉన్నత పాఠశాలలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు ప్రారంభించగా, వైద్ధాఇకారి రంజిత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు నులిపురుగుల నిర్మూలనకు ఈ టాబ్లెట్లు ప్రతి ఒక్కరు వేసుకోవాలని, లేనియెడల విద్యార్థుల్లో రక్తహీనత సమస్యలు వచ్చే అవకాశం ఉందన్న ప్రతి ఒక్కరూ ఈ మాత్ర తీసుకుని ద్వారా రక్తహీనత నుండి కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ ఉపేందర్, పీహెచ్ఎం కృష్ణవేణి, ఉమామహేశ్వరి, యాతాకుల మధుబాబు, శాంతకుమారి, ఉపాధ్యా యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశలు తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి ఉత్తమ్ జన్మదినం సందర్భంగా రక్తదానం

*కోదాడ ప్రభాతవార్త:*



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా కోదాడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గోవిందా నవీన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అందజేసేందుకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు క్రమశిక్షణతో దేశ సరిహద్దులో దేశ రక్షణ కోసం సేవలందించి, నేడు సమాజం చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఆయన అభిమానులు ఆయన చూపిన బాటలో నడుస్తూ పదిమందికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. కాగా ఈ రక్తదాన శిబిరంలో 20 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం యాదగిరి, యూత్ ప్రెసిడెంట్ విఖిల్, అమీర్, సుమన్, సాయి, మాతంగి సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నూనె సులోచన

*కోదాడ, ప్రభాతవార్త :*



మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకురాలు నూనె సులోచనను ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లేపల్లి వెంకటేశ్వరరావులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నూనె సులోచన ఎంపిక పట్ల కోదాడ నియోజకవర్గ నాయకులు పార సీతయ్య, బండ్ల కోటయ్య, సన్నీరు మురళి, కంబాల ప్రసాద్, పొనుగోడు సైదులు, ఆరే నవీన్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజలకు నాణ్యమైన కల్తీ లేని అహారాన్ని అందించాలి

**ః జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి పి.స్వాతి**

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 20ః** ప్రజలకు కల్తీ లేని నాణ్యమైన పదార్థాలను అందించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి అన్నారు. గురువారం హాలియాలోని ఫేమస్ బేకరీని పరిశీలించి బేకిరిలో శుభ్రత పాటిస్తున్నా బ్రేడ్, బిస్కెట్లపై లేబుల్ ముద్రించాలన్నారు. అదే విధంగా కుళ్లిన పండ్లను వాడవద్దని సూచించి 15వేల రూపాయల జరిమానాను విధించారు. బేకరిలో అహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లో గల స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కు పంపించినట్లు రిపోర్ట్సులో కల్తీ అని తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హోటల్లో వాడిన నూనెను సింథటిక్ రసాయనాలను వాడరాదని, కిరాణ దుకాణాల్లో తేదీ దాటిపోయిన వస్తువులను విక్రయించవద్దని సూచించారు. నిబంధనలు పాటించనట్లైతే లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఇప్పటి నుంచి తరుచూ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అమె వెంట మున్సిపాల్ కమీషనర్ మున్వర్ అలీ, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఏఎమ్మార్పీ నుండి జంటనగరాలకు నిరంతరం నీటి సరపరా

-జెన్‌కో హైడల్ డైరెక్టర్ వెంకటరాజారామ్

పెద్దఅడిశర్లపల్లి,జూన్20,ప్రభాతవార్త:

ఏఎమ్మార్పీ ప్రాజెక్టు నుండి ఎటువంటి అంతరాయం లేకుండా జిల్లా జ ంటనగరాలకు నిరంతరంగా నీటి సరపరా చేయాలని తెలంగాణ జెన్‌కో హైడల్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరాజారామ్ అన్నారు,గురువారం మండలంలోని పుట్టంగండి పంపుహౌజ్ మరియు జీరో పాయింట్ వద్ద కొనసాగుతున్న అత్యవసర మోటార్ల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రస్తుతం ఏఎమ్మార్పీ ఒకటో యూనిట్ మోటార్ల మరమ్మత్తులను వేగవంతం చేయాలని సాగర్ నీటి మట్టం మరింత తగ్గిన నీటిని ఎద్దడి ఏర్పాడకుండా అవసరమైన మరోక ప్రత్యామ్నాయ మోటారును సిద్ధం చేయాలని సూచించారు,ప్రస్తుతం అత్యవసర మోటార్ల ద్వారా పుట్టంగండి మోటార్లకు 510 అడుగులు లెవల్‌కు చేరుకునే నీటిని అప్రోచ్ కెనాల్‌లోకి ఎత్తివేయాలని ఆయన అధికారులను ఆదేశించారు,



జెన్‌కో, ఇరిగేషన్, మెట్రోబోర్డు అధికారులు సమన్వయం చేసుకొని నీటిని నిరంతరంగా తరలించాలని అన్నారు,ఈయన వెంట జెన్‌కో సీసీ ఉపేందర్, ఎస్ఈ వెంకటవర్మ, రఘురాం,డీఈలు వెంకటేశ్వర్లు,నరేందర్‌రెడ్డి,ఏడీలు సత్యనారయణ,సుదాకర్,సంజీవరెడ్డి, ఏఈలు,తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మందులు వేయించాలి

-అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర




**నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మందులు వేయించి, వారికి నులిపురుగుల నుండి రక్షణ పొందాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని జీ.వి గూడెంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొని మందుల పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించి, పాఠశాలలో చదివే విద్యార్థినీలకు నులిపురుగుల నివారణ మందులు అందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అందరు సద్వినియోగం చేసుకోవాలని, తప్పనిసరిగా 19 సంవత్సరాలలోపు వయసు కలిగిన ప్రతి ఒక్కరు నివారణ మందులు వేసుకోవాలని, మిస్సైన వారి కోసం జూన్ 27న మరోమారు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నులిపురుగుల నివారణ మందులు తీసుకోవడంతో పాటు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మనం మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీల అమలుకు కృషి : ఎంపీ రఘువీర్ రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట:

లోక్సభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతానని నల్లగొండ లోక్సభ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గంలో 70 వేల ఓట్ల మెజార్టీ తనకు రావడానికి కృషి చేసిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 24,25 తేదీలలో పార్లమెంట్ సమావేశాల్లో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా సూర్యాపేట వచ్చి సీనియర్ నాయకుడు దామోదర్ రెడ్డి ఆశీర్వాదము తీసుకున్నానన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్‌కు ఆదరణ తగ్గిందని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను లోక్సభ ఎన్నికల్లో ఓట్లతో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పారన్నారు. నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన ప్రజలు లోక్సభ ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా చేశారన్నారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్ నాయకులపై తప్పుడు విమర్శలు చేయడం జగదీశ్వర్ రెడ్డికి తగదన్నారు. ఛత్తీస్‌ఘఢ్ విద్యుత్ ఒప్పందంపై జ్యుడీషియల్ కమీషన్ వేస్తే తప్పు పట్టడము, ప్రశ్నించడాన్ని ప్రజలు



గమనిస్తున్నా రన్నారు. ఆధారాలు, గణాంకాలు లేకుండా మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రఘువీర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది



-జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

వలిగొండ ప్రభాతవార్త:

విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం ౹ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నట్టల గోళిల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. నులి పురుగుల భారిన పడ్డ విద్యార్థులల్లో ఎదుగుదల లోపించి రక్తహీనతతో ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. 2-19 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్నవారు ప్రభుత్వం ఉచితంగా అందజేసే నట్టల గోళిలను వేసుకొని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఆరోగ్య వంతులు మంచిగా ఆలోచించగలుగుతారని, ఆరోగ్యంతో ఉంటే దేనినైన సాధించవచ్చని, ఆరోగ్యానికి మించిన సంపదలేదని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పాపారావు, జిల్లా ఉప వైద్యాధికారి యశోధ, డాక్టర్ వంశీకృష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకోజు భాస్కర్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర పెంపుపై హర్షం

నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త:



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 13 రకాల వ్యవసాయ ఉత్పత్తుల పైన కనీస మద్దతు ధరలు పెంచినందున అభినందనలు తెలుపుతున్నట్లు బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసోజు యాదగిరి చారి, బీపంగి జగ్జీవన్, గుండా నవీన్ రెడ్డి, మంగిలిపల్లి కిషన్, పగిడి మహేష్, ప్రసాద్ రాథోడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విడిఎస్ డ్యాన్స్ అకాడమిలో సందడి చేసిన కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్, గబ్బర్ సింగ్ టీం

నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త:



నల్గొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో గల అల్కాపురి కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విడిఎస్ డ్యాన్స్ అకాడమీలో టాలీవుడ్ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్, గబ్బర్ సింగ్ టీం సభ్యులు ప్రారంభించి, విద్యార్థులతో డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. డాన్స్ అకాడమీ మేనేజర్లు వాసు, శశాంక్‌లు మాట్లాడుతూ.. గ్రాండ్ ఓపెనింగ్ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఐదు సంవత్సరాల సహకారం అయినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ మాస్టర్, సిద్దు మాస్టర్, స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యకు నివాళులు అర్పించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, జూన్ 20 ప్రభాతవార్త



మండలం లోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి ఎందిన సూర శంకర్ తండ్రి సూర రాములు అనారోగ్యంతో గురువారం అకాల మరణం చెందారు.నకిరేకల్ నియోజకవర్గ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య జిల్లా గ్రంథాలయం మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డితో కలిసి ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సంతాపాన్ని తెలిపారు.వారి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజల అత్యవసర వసతులపై అప్రమత్తంగా ఉండాలి

## ..ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ

**మర్రిగూడ,20జూన్,ప్రభాతవార్త:**

విద్య,వైద్య,విద్యుత్ ,త్రాగునీరు వంటి వసతులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, గ్రామాలలో సమస్యలు లేకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని మర్రిగూడ ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ అన్నారు. గురువారం ఎంపిపి అధ్యక్షతన మర్రిగూడ సమావేశపు హాల్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతరం రోగులకు చికిత్స అందజేయాల్సి పిహెచ్‌సి,సిఎస్‌సి , ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిదంగా సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సంబందిత అధికారులను కోరారు. మండలంలో రైతు భరోసా పథకం ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో అందజేసినట్లు ఏవో హేమలత తెలిపారు. అనంతరం అధికారులు ఎంపిపి, ఎంపిటిసి సభ్యులు పరస్పరం శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు విష్ణు,మమత, శోభరాణి, బంతిలాలు, శ్రీశైలం,ఎంపిడివో జిసి మున్నయ్య, ఎంఈవో గురువారావు, ఏఈ రాజేష్, వెంకటేశ్వర్లు, రాఘవేందర్, ప్రసాద్,కిషన్, యశోద, రవికుమార్, వెంకటేష్,నవీన,తదితరులు పాల్గొన్నారు.




# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## ...పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్

**చండూరు,20జూన్,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖను సమీక్షించి కాంట్రాక్టు కార్మికలందరినీ రెగ్యులర్ చేసి రాష్ట్రంలో వివిద రంగాలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించాలని ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చండూరులో ఎఐటియుసి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆరు నెలల కాలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షలు చేయడానికి ప్రయత్నించడం లేదని ఆరోపించారు. కార్మిక శాఖలో అనేక పోస్టులు ఖాళాగా ఉండా సంక్షేమ పథకాలను అముల చేయలేక పోతున్నారన్నారు. 2వ ఎఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలని,ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 18వేలు ఇస్తామని చెప్పి నేటి అమలు చేయలేదన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని, అదేవిదంగా వివిద రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆంధోళన చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు దోటి వెంకన్న,కార్యదర్శి జెల్లా శ్రీనివాస్,నాయకులు సత్తయ్య, బి.శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.




# పెరుగుతున్న కూరగాయల ధరలు ..సామాన్యులు కొనలేని పరిస్థితి

**చండూరు రూరల్,20జూన్,ప్రభాతవార్త:**



కూరగాయలు అంటేనే సామన్యులు భయపడే పరిస్థితి ఏర్పడింది. ఎండ తీవ్రత తగ్గినా కూరగాయల ధరలు మాత్రం మండిపోతున్నాయి. చండూరు మండలంలో ఏ కూరగాయ చూసినా కిలో రూ.60 నుంచి 70 వరకు పలుకుతోంది.చికెన్‌తో పోటీపడి బీన్స్ ధరలు ఉన్నాయి.కిలో చికెన్ 250 రూపాయలను లభిస్తుండగా, బీన్స్ రూ.210కు చేరింది. నిన్నా మొన్నటి వరకు అన్ని రకాల కూరగాయల ధరలు కిలో రూ.30నుంచి 50 రూపాయలలో లోపు లభించగా, ఇప్పుడు 40 శాతం మేరకు ధరలు పెరిగి సామాన్యులు కొనలేని పరిస్థితిలో ఉన్నాయి.వందరూపాయలతో మార్కెట్‌కు వెళితే రెండు రకాల కూరగాయలు కూడా రావడంలేదని ఇలా అయితే కొనేది ఎలా,బ్రతికేది ఎలా అని మండల ప్రజలు వాపోతున్నారు. దీంతో మార్కెట్ వైపు వెళ్లాలంటేనే భయపడుతున్నారు.అలాగని తినకుండా ఉండలేక కొనలేక సతమతమవుతున్నారు. నిత్యావసర సరుకుల ధరలతో పాటు కూరగాయల ధరలు పెరగడంతో ఎం చేయాలో తెలియక మద్యతరగతి వారు సతమతమవుతున్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుని సామాన్యులను ఆదుకోవాలని కోరుతున్నారు.ఉత్పత్తి తగ్గడం ఇతర ప్రాంతాలనుండి దిగుమతి చేసుకోవడం వాటి ధరలకు రెక్కలు వచ్చాయి.

# అల్బెండజోల్ టాబ్లెట్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, జూన్20, ప్రభాతవార్త:**



నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి మాట్లాడారు. నులి పురుగుల నివారణపై ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నల్లగాసు జాను యాదవ్, జెడ్పిటిసి మార్పాకుల అరుణ సురేష్‌గౌడ్, డిప్యూటీ హెచ్ఓ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**దేవరకొండ, జూన్20, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డికి గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఎమ్మెల్యే వెంట దేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఉన్నారు.




# ఉపాధిహామిపై అధికారులు విచారణ

**మర్రిగూడ,20జూన్,ప్రభాతవార్త:**



మండలంలోని ఉపాధిహామి సిబ్బంది పరస్పర ఫిర్యాదు మేరకు జిల్లా సంబందిత అధికారుల ఆదేశాల మేరకు గురువారం అదనపు పిడి కె.నవీన్‌కుమార్ ఎంపిడివో కార్యాలయంలో విచారణ నిర్వహించారు.ఎపివో, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపిడివో జిల్లా అధికారులకు గత నెలలో నివేదిక సమర్పించారు.దీంతో జిల్లా పిడి ఆదేశాల మేరకు విచారణ నిర్వహించారు.అనంతరం సంబందిన నివేదికను జిల్లా పిడికి అందజేస్తామని నవీన్‌కుమార్ విలేకరులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ క్లస్టర్ అసిస్టెంట్ పిడి బాలకృష్ణ,మర్రిగూడ ఎంపిడివో జిసి మున్నయ్య,ఏపివో వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త**



జుప్రపంచ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం స్థానిక సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యోగా విన్యాసాలు చేశారు. యోగా గురువు పాలకూర పాండును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మీ, ముటుకుల్లోజు నీరజ, పోలోజు శ్రీలత, చింతల రజిత, మమత, ఊడుగు కల్పన, గోశిక పద్మ, వెంటకమ్మ, మాధవీలత, పద్మమ్మ తదితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దం యాదయ్యకు రాజీవ్ స్మారక ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి సమకూర్చిన రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని రటస్టు కార్యదర ఇశ ఎం.ఎ.ఖయ్యూం, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్యలు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల నర్సింహా, ముద్దం సుమిత్ర సత్తయ్య, యాట శంకరయ్య, బొమ్మని యాదయ్య, సుర్వి చిన్న రాములు, ముద్దం రాజేష్, బొమ్మని సాయికుమార్, బద్దం చేతన, బీమగోని గణేష్, మోడెపు సాయి తదితరులున్నారు.

# నులిపురుగుల నివారణతో ఆరోగ్యం

### ఎంపిపి కొలను సునీత, జెడ్పిటిసి సుంకరి ధనమ్మ

*చిట్యాల రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:*

నులిపురుగుల నివారిస్తే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికీ విధిగా నులి పురుగుల నివారణ మందును అందించడానికి ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు, ఉరుమడ్ల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పిహెచ్‌సి వైద్యాధికారులు ఉబ్బు నర్సింహ, సత్యనరేష్ స్థానిక నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. విద్యార్థులకు వారు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. అదేవిధంగా గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపిటిసి సభ్యురాలు దుబ్బ పద్మకుమారస్వామి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని వివరించారు. విద్యార్థులు సంపూర్ణ



ఆరోగ్యంగా ఉండేందుకు వ్యక్తిగత శుభ్రతను తప్పనిసరిగా పాటించాలని ప్రతి విద్యార్థికి నులి పురుగుల నివారణ మందు వేయాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, ఎంపిటిసి సభ్యులు దేశబోయిన స్వరూప నరసింహ, దేవరపల్లి సత్తిరెడ్డి, సూపర్వైజర్ శ్యామల, ఏఎన్ఎంలు పార్వతీ, శాంతమ్మ, శ్రీలత, హెల్త్ అసిస్టెంట్ విక్రమాదిత్య, హెచ్ఎం నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలన మందుల పంపిణీ

*చిట్యాల, జూన్ 20, ప్రభాతవార్త:*



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నిర్మూలన మందులను పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ సయ్యద్ అజార్ అహ్మద్ మాట్లాడుతూ ఈ నులిపురుగుల మందులను ఒకటి నుండి 19 సంవత్సరాల వరకు గల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులకు అంజేసినట్లు తెలిపారు. మొత్తం 5767 మంది పిల్లలకు మాత్రలను ఆరోగ్య సిబ్బంది ద్వారా అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట పద్మ బొందయ్య, సత్యనారాయణ, డాక్టర్ సత్యనరేష్, సిహెచ్ఓపి శ్రీనివాసచక్రవర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వైద్యశాల సూపర్వైజర్ నర్సమ్మ, రమేష్, సరళ తదితరులు ఉన్నారు.

## ఇకపై ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం

*చిట్యాల, జూన్ 20, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలో ఎంపిడివో కార్యాలయంలో ఇకపై నుండి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కృష్ణ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి శ్రవణ్‌కుమార్ అధ్యక్షతన ఎంపిడివో కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించేదని దాని వలన ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని ఇక నుండి ప్రతి సోమవారం గ్రీవెన్స్ సెల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి



అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని, ప్రజల నుండి అర్జీక స్వీకరించి రశీదు ఇస్తామని తెలిపారు. ఇట్టి దరఖాస్తులను 15 రోజులలో పరిష్కారం చేస్తామని వివరించారు. ఎంపిడివో జయలక్ష్మి, చిట్యాల మున్సిపల్ కమీషనర్ వీరేందర్, మండల వ్యవసాయ అధికారి గిరిబాబు తదితరులు ఉన్నారు.




## నులి పురుగుల నిర్మూలన మందుల పంపిణీ

*కేతేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:*



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్ జెడ్పిహెచ్ఎస్ కేతేపల్లి నందు విద్యార్థుకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. వీరితో పాటు మండల వైద్యాధికారి అర్చన, సిహెచ్‌వో సుందర్, ఆరోగ్య పర్యవేక్షకులు జగదీష్‌రెడ్డి, కమల, ఆరోగ్య కార్యకర్త జానకి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### పల్లపు బుద్ధుడు

*చిట్యాల రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:*



యోగాతో విద్యార్థులకు మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ఈ నెల 21వ తేదిన యోగా దినోత్సవం సందర్భంగా గురు వారం విద్యార్థులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యోగా, మెడిటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులతో సాధన చేయించడంతో పాటు ధ్యానంపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి రోజు ప్రతి ఒక్కరు యోగాసాధన చేయాలని సూచించారు. మానవాళికి యోగా గొప్ప వరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు స్వామి, కృష్ణమూర్తి, నాగయ్య, కృష్ణ, జహీసాబేగం, నాయకులు కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, మేడబోయిన శ్రీను, కురుపాటి లింగయ్య, గంగాపురం వెంకన్న, గుత్తా రవీందర్‌రెడ్డి, బొడ్డు శ్రీను, పట్ల జనార్ధన్, సత్యనారాయణ, దినేష్, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన ఉషయ్య

*నార్కట్‌పల్లి, జూన్ 20 ప్రభాతవార్త*



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సూర మల్లయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ మాజి ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, సూర రాములు, సాగర్ల సైదులు, శివరాత్రి భిక్షపతి, ఈగల వెంకన్న, నంద్యాల నరసింహ్మారెడ్డి, సూర అశోక్, ఈటెల వెంకన్న, నరసింహ, సూర ముత్యాలు, సూర వెంకన్న, పెంజర్ల లింగస్వామి, శివరాత్రి ఆంజనేయులు, శివరాత్రి శ్రీను, యల్లారెడ్డిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల యజమానుల శుభాకాంక్షలు

*నార్కట్‌పల్లి, జూన్ 20 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి మండల కెమిస్ట్రీ, డ్రగిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు గర్దాసు వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సనియర్ డా॥చంద్రమౌళి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయి ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ అసోసియేషన్ సభ్యుల సమస్యలను పరిష్కరించుందుకు ముందుండాలని , అ ందరు ఐకమత్యంతో ఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలందించాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ మెడికల్ షాపుల యజమానులు సరాబు శ్రీనివాస్, భిక్షం, బండ గొర్ల సైదులు, మిరియాల నగేశ్, కోట లతా నరేష్, రామోజు నాగాచారి తదితరులు పాల్గొన్నారు.



## ఇక నుండి ప్రతి సోమవారం ప్రజా వాణి

*నార్కట్‌పల్లి, జూన్ 20 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇక నుండి ప్రతి సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు అన్ని శాఖలకు చెందిన అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను, వారి ఫిర్యాదులను స్వీకరిస్తారని మండల ప్రత్యేక అధికారి రమేశ్ తెలిపారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల ఎంఆర్ఓ, ఎంపిడిఓ, ఎంపిఓలు ,మండల స్థాయి అధికారారులు, పంచాయితీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రజా వాణిలో స్వీకరించిన ఫిర్యాదులను 15 రోజులలోపు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, వివిధ శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

- దీర్ఘకాలిక సాధనతో సంపూర్ణ ఆరోగ్యం
- యోగా సాధనకు పెరుగుతున్న ఆదరణ
- జీవితంలో భాగం కావాలంటున్న గురువులు
- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

చిట్యాల రూరల్, జూన్ 20, ప్రభాతవార్త: ప్రస్తుత పోటీ ప్రపంచంలో జన జీవనం ఉరుకుల, పరుగుల మయమైపోయింది. సమయానికి ఉన్న విలువ అంతా ఇంతా కాదు. మారుతున్న కాలంలో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ప్రతి మనిషి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఒత్తిడి వీటన్నింటి నుంచి కాసింత ఉపశమనానికి యోగానే చక్కని ఔషదం అంటూ నిపుణులు శాస్త్రీయంగా నిరూపించారు. అన్ని రోగాలకు ఇదే మందు. చిన్న చిన్న రోగాలకు సైతం పాశ్చాత్య వైద్యం వైపు పరుగులు తీసే ఈ రోజుల్లోనే యోగా అన్ని రోగాలకు సంజీవనిలా మారింది. ప్రతి రోజు కాస్తంత సమయాన్ని కేటాయించి యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యం, ఆయుష్షు పెరుగుతుంది. మనసుపై, శరీరంపై పట్టు సాధించడమే యోగాభ్యాసం అంతిమలక్ష్యమని సాధకులు అంటుంటారు. దేహం, మనసు, భావోద్వేగాలను సమతుల్యం చేయడమే యోగమని విశ్లేషిస్తున్నారు. ఒత్తిడిని తగ్గించి ఆనందకర జీవనానికి తోడ్పడే సనాతన భారతీయ జీవన విధానంలో భాగమైన యోగ విశిష్టతను తెలియజేసేందుకు ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. నేడు ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలుసంపూర్ణ ఆరోగ్యం పొందేందుకు పాఠకుల కోసం ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం






యోగాతోనే శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని ప్రస్తుత కాలంలో యోగా ఎంతో అవసరమని నిపుణులు చెబుతున్నారు. వేలాది ఏళ్ళ క్రితం ఋషులకు మనకు అందించిన సాంప్రదాయ యోగా, ధ్యానం ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధుల నివారణకు, ఆరోగ్య పరిరక్షణకు, మానసిక వికాసానికి దోహదం చేయడంలో ప్రముఖమైనది. తొమ్మిదేళ్ళుగా యోగాను కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆచరణలోకి తీసుకొచ్చి విస్తృత ప్రాచుర్యం కల్పిస్తోంది. ప్రతి ఏడాది జూన్ 21వ తేదిన యోగా దినోత్సవం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటుంది. యోగా సాధన చేసే వారిని మూడు రకాలుగా చెప్పుకోవచ్చు. మొదటిరకం వారు మోక్ష సాధన కోసం యోగా మార్గాన్ని ఆచరిస్తారు. వీరికి ఇహలోక సుఖాల పట్టింపులు ఉండవు, రెండోరకం వారు శారీరక, మానసిక ఆరోగ్యాలను కాపాడుకోవడానికి యోగాను అభ్యసిస్తారు. మూడవ రకం వారు దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసుకోవడానికి మాత్రమే యోగా చేస్తారు. యోగా సాధనాలలో యోగాసనాలు వేయడం ఒక ప్రక్రియ యోగాసనాల వలన శరీరం లావెక్కడం, ముఖం తేజస్సుతో కళకళలాడుతుంది. శివపార్వతులతో యోగాసనాలు ఆవిర్భవించినట్లు పురాణ కథలు చెబుతున్నాయి.

### ప్రతి ఆసనం ఉప'యోగ'మే

యోగాభ్యాసం సకల సమస్యలకు పరిష్కారం చూపుతుందని అందరూ విశ్వసిస్తున్నారు. అయితే యోగాభ్యాసంలో భాగంగా సాగే ఒక్కో ఆసనం ద్వారా ఒక్కో ఉపయోగం ఉంటుంది. పూర్ణ ధనురాసన్, చక్రాసన్, వృక్షాసన్, హలాసన్, జాను శీర్షాసన్, పశ్చిమోత్తాసన్, వృష్టాసన్, శలాభసన్, వృశ్చికాసన్ వంటి వాటి వల్ల అభ్యాసకులు రోజంతా ఉత్సాహంగా గడుపుతుండడం గమనార్హం. బిపి, షుగర్, ఇతర సమస్యలకు నివారిణిగా ధ్యానం, యోగా పనిచేస్తుంది. ధ్యానంతో మనోవికాసం, అధ్యాత్మిక జ్ఞానం కలుగుతుంది. తలనొప్పి, వెన్నునొప్పి , మోకాళ్లనొప్పులు, అలసటలాంటి వాటిని దూరం చేసుకోవాలంటే యోగా తప్పనిసరి అని శాస్త్రియంగా నిరూపితమైంది.

### యోగా సాధనతో కలిగే ప్రయోజనాలు ఇలా....

యోగా వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వయసుతో నిమిత్తం లేకుండా అన్ని వయసులవారు క్రమపద్దతిలో నిత్యం యోగా చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ప్రధానంగా కీళ్ళ నొప్పులు, రక్తపోటు, అల్సర్, మధుమేహం, ఉబ్బసం వంటి వ్యాధులను తగ్గించడంలో యోగా కీలక పాత్ర వహిస్తుంది. ప్రతి రోజు భస్త్రిక, కపాలభాతి, అనులోమ, విలోమ ప్రాణాయామం చేయడం, ఉపిరితిత్తుల సామర్థ్యం పెరగడంతో పాటు శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈరోజు యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం, మనోధైర్యం పెరుగుతుంది.

### కఠిన ఆసనాల జోలికి వెళ్లొద్దు

యోగా అభ్యాసనం ఎప్పుడూ ప్రకృతికి దగ్గరగా ఉండడం ద్వారా మంచి ఫలితాలనిస్తుంది. ఎంచుకున్న స్థలం ఎత్తు పల్లాలు లేకుండా సమాంతరంగా ఉండాలి. స్థిరంగా ఒక భంగిమలో కూర్చోవాలి. మంచి వాతావరణం, వెలుతురు, గాలి వచ్చేలా ఉన్న స్థలాన్ని ఎంచుకోవాలి. శక్తికి మించిన వ్యాయమాలు చేయకుండా కొద్ది కొద్దిగా సాధన చేస్తూ ఉండాలి.

### పాటించాల్సిన నియమాలు...

- మానసికంగా సంసిద్దంగా ఉండాలి.
- క్రమం తప్పకుండా నిత్యం సాధన చేయాలి.
- గాలి, వెలుతురు లభించే ప్రదేశాన్ని ఎంచుకోవాలి.
- కడుపు ఖాళీగా ఉన్నప్పుడు సాధన చేయాలి. లేనియెడల ఆయాసం కలుగుతుంది.
- ఆహార నియమాలు ఖచ్చితంగా పాటించాలి. శాఖాహారం తీసుకుంటే చాలా మంచిది.
- మసాలా, ఉప్పు, కారం, నూనె ఉన్న ఆహార పదార్థాలు తగ్గించాలి.

### వ్యాయామ విద్యలో అంతర్భాగంగా యోగా....

దశాబ్దకాలంగా వ్యాయమ విద్యలో పూర్తిస్థాయిలో యోగాను అంతర్భాగం చేశారు. దీని వలన కొన్ని పాఠశాలల్లో యోగా కార్యక్రమాలు నిత్యం కొనసాగుతున్నాయి. ఇందులో పట్టభద్రులైన వారు యోగా కేంద్రాలను సొంతంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. వారికి జీవనోపాధిగా ఎంతో ఉపయోగపడుతుంది.

### 2024 యోగా డే థీమ్ ఇదే

ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడంలో భాగంగా ఒక నిర్ధిష్టమైన థీమ్‌ని తీసుకుంటారు. 2024 సంవత్సరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ అన్న థీమ్‌ను తీసుకున్నారు. అంటే యోగా మన కోసం మరియు మన సొసైటీ కోసం అన్న థీమ్‌తో ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాల్సిన అవసరాన్ని చెబుతున్నారు.

### ప్రపంచవ్యాప్తంగా యోగా చేస్తున్నారు

**- రుద్రారపు మల్లేష్, యోగా శిక్షకుడు, గుండ్రాంపల్లి**



సర్వ రోగాలను నయం చేసుకునే అవకాశం యోగా ద్వారానే సాధ్యపడుతుంది. ప్రస్తుతం యోగాసనాల ద్వారా అనేక రకాల దీర్ఘకాలిక రోగాలను నయం చేసుకోవచ్చు. గత తొమ్మిదేళ్ళుగా పలు పాఠశాలలోని విద్యార్థులకు యోగా శిక్షణ ఇస్తున్నాను. యోగా శిక్షణ పొందుతున్న విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, దేశవ్యాప్తంగా జరిగేపోటీలలో బహుమతులు పొందేలా ప్రోత్సహిస్తున్నాను. యోగాను అందరూ నేర్చుకోవడానికి ఆసక్తి చూపడం చాలా సంతోషకరం.

### యోగాతో మానసిక ప్రశాంతత

**- పల్లపు బుద్దుడు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్**



యోగా మనలోని బద్దకాన్ని తొలగిస్తుంది. సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుంది. ప్రతిరోజు యోగా చేస్తున్నా. యోగాతో మానసికంగా ప్రశాంతత కలుగుతుంది. ఆరోగ్యం, ఏకగ్రాత, మంచి వ్యక్తిత్వం నిర్మాణం, శాంతియుత స్వభావంతో ఉండగలుగుతాం. ఆర్ట్‌ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. హ్యాపీనెస్, యోగా మెడిటేషన్, సుదర్శన క్రియ అనే లయబద్ధమైన సాధనలు ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, దీన్ని విశ్వవ్యాప్తం చేయడానికి అందరూ కృషి చేయాలన్నారు.

# మద్యం ప్రియుల జేబుకు చిల్లు




- గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్‌షాపులు
- మద్యం దుకాణాల సిండికేట్ దందా
- కన్నెత్తి చూడని ఎక్సైజ్, పోలీసు అధికారులు
- మామూళ్ళ మత్తులో ఉంటున్నారని ఆరోపణలు

**తిరుమలగిరి, ప్రభాతవార్త : తుంగతుర్తి నియోజకవర్గంలోని మండంలలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాల్లో బీర్లకు కృత్రిమ కొరత సృష్టించి అడ్డగోలుగా దోచేస్తున్నారు. కేఫ్ లైట్, కేఎఫ్ స్ట్రాంగ్ తదితర బ్రాండ్‌లకు చెందిన బీర్లు వైన్స్ దుకాణాల్లో నో స్టాక్ అంటున్నారు. కానీ అవి కావాలంటే బెల్ట్ షాపుల్లో ఉంటాయని బహిరంగంగా చెప్తున్నారు. మద్యం వ్యాపారులు మద్యం ప్రియులకు కుచ్చుటోపి పెడుతున్నారని, నియోజకవర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపుల దందా మూడు క్వార్టర్లు ఆయా బీర్లుగా యదేశ్చగా దందా సాగుతోంది. ఇంత జరుగుతున్నా ఇటు వైపు ఎక్సైజ్ శా అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం ఇది ఏమిటని పలువురు మద్యం బాబులు ప్రశ్నిస్తున్నారు. మద్యం షాపుల యజమానులు ఇచ్చే మామూళ్ళ వ్యవహారమే పర్యవేక్షణ లేమికి కారణమని పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.**

మద్యం దుకాణాల యజామానులు, బెల్ట్‌షాపుల నిర్వహకులతో కుమ్మక్కై సామాన్య ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారని ఇక్కడ నియోజకవర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు. మొన్నటి వరకు వేసవికాలంలో మండుతున్న ఎండల వల్ల బీర్ల అమ్మకాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మందుబాబుల నుంచి వచ్చే డిమాండ్‌ను క్యాష్ చేసుకోవడానికి మద్యం షాపుల యజామనులు బెల్ట్ షాపులతో కుమ్మక్కై కింగ్ ఫిషర్, లైట్ బీరుకు మద్యం షాపులలో రూ.150, స్ట్రాంగ్ బీరుకు రూ.160 ఉండగా బెల్ట్‌షాపుల యజమానులకు కేఎఫ్ లైట్ రూ.200, స్ట్రాంగ్ బీరు రూ.210 విక్రయిస్తున్నారు. వైన్ షాపులలో బీర్లు లేవని చెప్తున్నా గానీ వైన్ షాపులకు మద్యం లారీ లోడ్ రాగానే బెల్ట్ షాపుల నిర్వహకులకు సమాచారం అందించి హాట్ కేకుల్లా అమ్ముతూ వైన్స్‌లో బీర్ల కృతిమ కొరత సృష్టిస్తుండడంతో మద్యం ప్రియులు చల్లని బీర్ల కోసం బెల్ట్ షాపులను ఆశ్రయిస్తున్నారు. దీంతో బెల్టన నిర్వాహకులకు మద్యం ప్రియుల వద్ద కేఎఫ్ లైట్ బీరుకు రూ.210, స్ట్రాంగ్ బీరు రూ.220కు రూ.40 నుంచి రూ.50వరకు అదనంగా విక్రయిస్తున్నారని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. బీర్లు అధిక ధరలకు అమ్ముతూ మద్యం ప్రియుల జేబుకు చిల్లులు వేస్తూ అందినకాడికి అందినంత దండుకుంటున్నారు. అధిక ధరలకు బెల్ట్ యజమానులు అమ్ముతూ జేబులు నింపుకునేందుకు నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాల దందాను సాగిస్తున్నారు. గ్రామాలలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులు రాత్రి పగలు అనే తేడా లేకుండా 24/7 అన్నట్టుగా దందా కొనసాగుతోంది. ఏ సమయంలోనైనా ఎంతైనా, మద్యం దొరుకును అనే తరహాలో అందుబాటులో బెల్ట్‌షాపులు తెల్లవార్లు తెరిచే ఉంటున్నాయి. నియోజకవర్గంలోని మండలాలోని అన్ని గ్రామాల పరిధిలో దాదాపుగా 125 గ్రామాలుండగా 10 నుంచి 15 వరకు ఆమ్లేట్ గ్రామాలున్నాయి. కాగా అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నట్లు సమాచారం. త్రాగటానికి మంచి నీరు దొరుకుతుందో లేదో కానీ మద్యం మాత్రం ఏరులై పారుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా బెల్ట్‌షాపు యజమానుదారులు నియోజకవర్గంలోని మండలంలో ఉన్న తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల, అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి, అడ్డగూడూరు, మోత్కూరు, శాలిగౌరారం మండలంలోని గ్రామాల్లో ఉన్న వైన్స్ దుకాణాల నుంచి కొనుగోలు చేసిన మద్యాన్ని అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. బెల్ట్‌షాపుల్లో 24/7 అనేలా మద్యం అమ్మకాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతున్నాయి. ఇళ్ళ మధ్యలో పలువురు ఇళ్ళలోనే మద్యం బాటిళ్ళను దాచి అవసరమైన వారికి ఒక్కొక్కటిగా తీసుకువచ్చి ఇస్తున్నారు. పలు గ్రామాలలో కిరాణం షాపు ముసుగులో మద్యం సీసాలు అమ్ముతూ సిట్టింగ్ లైసెన్స్ బారుల వలె దందాను సాగిస్తున్నారు. మద్యం అమ్మకాలు రాత్రి, పగలు అనే తేడా లేకుండా లభించడంతో మద్యం ప్రియులు జేబులు ఖాళీ చేసుకుని తమ ఆరోగ్యాన్ని గుళ్ళ చేసుకుంటున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. రోజు రోజుకు గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా సాగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడం వెనుక అసలు మతలబు ఏమిటో అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ముడుపుల వ్యవహారం వల్లే పుట్టగొడుగుల్లా బెల్ట్‌షాపులు ఏర్పాటు అవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తుంగతుర్తి నియోజకవర్గానికి మూడు ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి సీఐ నల్గొండ జిల్లా శాలిగౌరారం సీఐ, యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు, మోత్కూరు ఎక్సైజ్ సీఐ ఈ మండలాలకు ఈ అధికారులు ప్రాతినిధ్యం వహించాల్సి ఉండగా ఈ నియోజకవర్గంలో ఎవ్వరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారై ఇక్కడ కొన్ని చోట్ల వైన్సులు సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్‌షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ వారిని కూడా అధిక ధరలకు విక్రయానికి ప్రోత్సహిస్తున్నారని, ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని చోట్ల సిండికేట్ కాకున్నప్పటికి ఆ మండలాలలో బెల్ట్‌షాపుల వద్ద అధిక ధరలకే మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు, తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రాలలో నాలుగు బార్లు ఏర్పడ్డప్పటికి బెల్ట్‌షాపుల వద్ద ఉన్న కిరాకి బార్ల వద్ద లేకపోవడంతో బార్ల యజమానాలు టెండర్ కట్టలేని దుస్థితి నెలకొన్నదని మండలంలో చర్చగా మారింది. ఇదే కాకుండా ఈ మండలంలో ప్రైవేటు దాబాలుగా ఏర్పాటు చేసి దాబాల వద్ద బార్ల కన్నా ఎక్కువ మద్యం విక్రయం జరుగుతున్నాయని వీటిని అరికట్టాల్సిన పోలీసు, ఎక్సైజ్ శాఖ వారిని ప్రోత్సహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వీటన్నింటికి ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్‌షాపులపై, ప్రైవేటు అనుమతులు లేని దాబాలు, హోటలల్లో ప్రైవేటుగా మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలపై జిల్లా అధికారులను కోరుతున్నారు.

# కోట్లు కరిగిపోతున్న కొరవడిన అధికారుల పర్యవేక్షణ




**నెరవేరని ప్రభుత్వ లక్ష్యం**

**గాడి తప్పుతున్న అధికార యంత్రాంగం**

భువనగిరి, ప్రభాతవార్త : కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగానికి పెట్రోల్, డిజీల్‌ను సరఫరా చేసే నిమిత్తం ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకుల నిర్వహణ అనతికాలంలోనే మూతపడుతున్నాయి. ప్రైవేటు బ్యాంకులకు ధీటుగా మెరుగైన సేవలను అందించేందుకు గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్ల బాధ్యతలను సహకార సంఘాలకు అప్పగించడంతో లక్షలాది రూపాయల కమీషన్ సహకార సంఘాలకు అందుతుంది. వచ్చిన లక్షల రూపాయల కమీషన్‌తో యాదాద్రిభువనగిరి జిల్లా పరిధిలోని కొన్ని సహకార సంఘాలు పెట్రోల్ బంకుల నిర్వహణకు లక్షలు ఖర్చు చేస్తున్నారు. వాటిని నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతుండడంతో అనధికాలంలోనే సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు మౌనం పడుతున్నాయో తప్ప రైతులకు పెట్రోల్ సరఫరా చేసిన దాఖలాలు కనిపించడం లేదు. జిల్లా పరిధిలోని అడ్డగూడూరు, మోత్కూరు సంస్థనారాయణపురం, భువనగిరి, మండలాల పరిధిలోని సహకార సంఘాల ఆధ్వర్యంలో లక్షల రూపాయలు వెచ్చించి పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను చేపట్టారు. ఇదిలా ఉండగా సంస్థానారాయణపురం, మోత్కూరు, అడ్డగూడూరు సహకార సంఘాలు ఆధ్వర్యంలో సుమారుగా రూ.30లక్షల పై చిలుకు నిధులు వెచ్చించి పెట్రోల్, బంకుల నిర్మాణాలను పూర్తి చేసిన అనధికాలంలోనే మార్కెట్‌లో కంజ్యూమర్ పంపులకు జనరల్ బంకుల నిర్వహణకు మధ్య ధరల పట్టికల్లో వ్యత్యాసం ఉందనే సాకు చూపుతూ నిర్వహకులు చేతులెత్తేసారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు భువనగిరి మండలం కందిపట్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో చీమలకొండూరు గ్రామ శివారులో లక్షల రూపాయలు వెచ్చించి పెట్రోల్ బంక్ నిర్మాణ పనులకు గత రెండేండ్ల క్రితం శంకుస్థాపన చేశారు. లక్షల రూపాయలు కరిగిపోతున్నాయో తప్ప రైతులకు లీటరు పెట్రోల్ పోసిన దాఖలాలు కనుచూపు మేర కనిపించడం లేదు. ఇక్కడ ఏర్పాటు చేసిన పెట్రోల్‌బంక్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన డీజిల్, పెట్రోల్ ట్యాంకులను సైతం భూములో నుంచి తవ్వి ఇతర ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం. ప్రభుత్వం ఒకవైపు వ్యవసాయ రైతాంగానికి మెరుగైన సేవలందించాలనే బృహత్కర లక్ష్యంతో గోదాంల, పెట్రోల్‌బంక్‌ల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తే పాలకవర్గాల సమన్వయ లోపంతో అనధికాలంలోనే లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన పెట్రోల్‌బంక్‌లు, నిరూపయోగంగానే ధర్శనమిస్తున్నాయన్న ఆరోపణలు యాదాద్రిభువనగిరి జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు జిల్లాలో మరో మండలంలో పెట్రోల్‌బంక్ నిర్మాణం పేరిట లక్షల రూపాయలు అడ్వాన్స్‌లుగా ప్రభుత్వం ఖజానా నుంచి విడుదల చేసి నెలలు గడిచిపోతున్నా పెట్రోల్ బంకు నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు నడవలేని వాతావరణం లేకపోలేదు. ప్రభుత్వం నుంచి ధాన్యం కొనుగోళ్ళు పేరిట ప్రతి సీజన్‌లో లక్షల రూపాయలు సహకార సంఘాల ఖాతాల్లో జమ అవుతున్నాయి. ఇచ్చిన నిధులను ఖర్చు చేయడమే లక్ష్యంగా భావిస్తున్నారు తప్ప రైతులకు మెరుగైన సేవల కల్పనకు దృష్టి సారించలేకపోతుండడమే లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్‌బంక్‌లు అనధికాలంలోనే మూతపడాల్సిన వాతావరణం నెలకొన్నా సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదని స్థానిక వ్యవసాయ రైతాంగం దుమ్మెత్తి పోస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో గల 21 సహకార సంఘాల ఆధ్వర్యంలో సుమారుగా 4,244 కోట్లు విలువ చేసే ధాన్యాన్ని రైతుల నుంచి ఖరీదు చేసి మిల్లులకు ఎగుమతి చేసినందుకు ప్రభుత్వం సుమారుగా రూ.91కోట్ల నిధులను సహకార సంఘాల, ఐకేపీ కేంద్రాల నిర్వహకుల ఖాతాలో జమ చేసింది. నిబంధనలకు గాలికి వదిలేసి అడ్డగోలుగా నిధులను ఖర్చు చేస్తూ జిల్లా అధికారులను తప్పుదారి పట్టించే సహకార సంఘాలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.



# మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తాం

త్రిపురారం,20జూన్,ప్రభాతవార్త:

త్రిపురారం మండల సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి పాండమ్మ మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా జీవితంలో ప్రజా భాగస్వామ్యంతో వారి సమస్యల పరిష్కారంతో పాటు మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సాగర్ నియోజకవర్గంలోని ప్రత్యేకంగా త్రిపురారం మండలంలో2019లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపిపి, జెడ్పీటిసి పదవులను కైవసం చేసుకుందని, అధికార పార్టీ కానప్పటికీ అందరి సహకారంతో మండల అభివృద్ధిలో తన వంతు కృషి చేశానన్నారు. తమ పదవీకాలంలో తనకు సహకరించిన అధికారులు, అనధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మండల కేంద్రంలో శాశ్వత వసతి గృహాలకు శాశ్వత భవనాలు ఏర్పాటుకు ప్రయత్నిస్తానని, స్వయం సహాయ సంఘాల ఆర్థిక పరిపుష్టికి సహకరించాలన్నారు. అనంతరం జడ్పీటిసి ధనావత్ భారతి మాట్లాడుతూ తాను పదవిలోకి వచ్చిన నాలుగున్నర ఏళ్లలో తమ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ తమకు కేటాయించిన నిధులను ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత క్రమంలో వినియోగించినట్లు తెలిపారు. మూడు రోడ్డు వంతెనలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంచార్జ్ ఎంపిడివో విజయకుమారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రజా భాగస్వామ్యంతో సమస్యల సత్వర పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ప్రజా భాగస్వామ్యంతో కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధామ్యాలైన తాగునీరు, హరితా హారం, పారిశుధ్యం, డంపింగ్ యార్డులు, వన నర్సరీలు, స్మశానవాటికల నిర్వహణను




క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బంది ఎంపిఎ ి, జడ్పీటిసిలతోపాటు ఎంపిటిసిలను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఇన్చార్జ్ ఎంపివో కోడిరెక్క రాజేందర్, ఎవో పార్వతి చౌహాన్, నాయబ్ తహసిల్దార్ ఖాదర్ మైనొద్దీన్, వైద్యాధికారులు డాక్టర్ ఎస్. శశికళ, ఉద్యానవన శాఖ అధికారి మురళి, ఏఈలు గార్లపాటి వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మోహన్‌గాంధీ, ప్రవీణ్; ఏపివో అశోక్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఫరీదాబేగం, నాగమ ణి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, ఉన్నారు.

## ఉద్యమ ఫలితమే సబ్ కలెక్టర్ హోదా

మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త



మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్‌ని సబ్ కలెక్టర్ పరిధికి గుర్తింపు కల్పించడం జిల్లా సాధన సమితి ఉద్యమ ఫలితమేనని సమితి స్టీరింగ్ నాయకులుమాలోతు దశరథనాయక్, మారం శ్రీనివాస్, మాద్గుల శ్రీనివాస్, బెజ్జం సాయిలు అన్నారు. మిర్యాలగూడ డివిజన్‌కు సబ్ కలెక్టర్ హోదా కల్పిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మిర్యాలగూడ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా సాధన సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షోయబ్, నాగభూషణం, జయరాజు, సైదులు, మహేష్, తిరుపతయ్య, యాదగిరి, చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడిని అరికట్టాలి

మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త



ఫీజుల దోపిడిని అరికట్టాలని, ప్రైవేట్ పాఠశాలల విద్యావ్యాపారాన్ని తక్షణమే నియంత్రించాలని విద్యాశాఖ అధికారులపై జిల్లా విద్యాశాఖాధికారికిబిసి, మాల మహానాడు, ఎంఆర్‌పిఎస్‌ల విద్యార్థి సంఘాల అధ్వర్యంలో డిఈఓకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, మాలమహానాడు విద్యార్థి విభాగం జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేష్‌లుమాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తూ ఇష్టానుసారంగాఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్ పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, ఈ విషయమై ఎంఇఓకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనాఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వారి వెంట జనార్ధన్‌గౌడ్, కర్నాటి యాదగిరి, బట్టు శ్రీకాంత్, వెంకటేష్, నాగరాజు, శ్రీనులున్నారు.

## బిఆర్ఎస్ అధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త



నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్ పిలుపు మేరకు బిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్‌అధ్వర్యంలో గురువారం స్థానిక బస్టాండ్ ఎదుట ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నీట్‌పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పత్రాలు లీక్ కావడంతో లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో గందరగోళం నెలకొందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహేష్, శ్రీకాంత్, శోభన్‌బాబు, గణేష్‌రెడ్డి, సుబాని తదితరులుపాల్గొన్నారు.

## భూ సమస్యలపై ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు

మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త



భూ సమస్యలకు సంబంధించిన సరైన అధారాలు కలిగి ఉన్న వారు మాత్రమే ధరణి మడ్యుల్స్ దరఖాస్తులు చేయాలని మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్‌రావు అదేశించారు. గురువారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మీ సేవ కేంద్రాల నిరా వ్యహ కుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ భూ సమస్యలపై ధరణి మడ్యూల్స్ లో చేస్తున్న దరఖాస్తులసత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం అన్‌లైన్ చేసే అర్జీదారుల నుండిమీ సేవ అన్లైన్ కేంద్రాల నిర్వాహకులు నిబంధనల మేరకు సరైన అధారాలు, ధ్రువపత్రాలు కలిగి ఉన్న వారి ఫిర్యాదులు మాత్రమే సంబంధిత మడ్యూల్స్ అన్‌లైన్ చేయాలని కోరారు. అదే విధంగా మీ సేవా కేంద్రాల నిర్వాహకులు అర్ఐ ధ్రువీకరణ పత్రాలున్న దరఖాస్తులుమాత్రమే అన్లైన్ చేసి నిర్ణిత చార్జీలు వసూలు చేయాలని అదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు హరిబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## అల్బండజోల్ మాత్రలు పంపిణీ

మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) విద్యార్థులకు అల్బెండజోల్‌మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శారీరక ఎదుగుదలకు బాలబాలికలందరు నులిపురుగుల నివారణకు అల్బుండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు భక్తి భావాలనుపెంపొందించుకోవాలి

మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త



దైనందిన జీవితంలో అధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని, ప్రజలు భక్తి భావాలను పెంపొందించుకోవాలనిమిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ ఎంపిటిసి ఇస్లావత్ సుజాతబాలునాయక్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం దుబ్బతండాలో 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం నిర్వహించగా వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. గ్రామంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు, నాగు, రమేష్, లచబాబు, శంకర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సీట్లును సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, జూన్ 20 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని బిసి వసతి(హాస్టల్)గృహాల్లో ప్రవేశాలకు సీట్లు ఖాళీగా ఉన్నాయని దరఖాస్తులను అప హ్వానిస్తున్నట్లుమిర్యాలగూడ బిసి హాస్టల్ వెల్ఫేర్ ఇంచార్జి అధికారి ఎండి నుస్రత్‌అలీ కోరారు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూమిరా ్యల గూడ ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహం(ఎ)లో 60 సీట్లు ఖాళీగా ఉన్నాయని, కళా శాల బాలుర వసతి గృహం (బి)లో 60 ఖాళీలు, ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతిగృహం మిరా ్యలగ ాడలో 70 ఖాళీలు, ప్రభు త్వ బిసి బాలుర వసతిగృహంమి ర్యాలగూడలో 50 ఖాళీలు, ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో 35 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈ సీట్లును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంబంధిత సమాచారం కొరకు సెల్: 9959789041, 8897840936ను సంప్రదించాలన్నారు.

# నీట్ పరీక్ష లీకేజి కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## ఎపర్ లీకేజిలో బిజెపి నాయకుల హస్తం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య



పెన్‌పహాడ్,20జూన్,ప్రభాతవార్త: నీట్ పరీక్ష లీకేజి కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సత్యగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నీట్ పరీక్ష లీకేజి మూలంగా 24 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేధనలోఉన్నారని, తమ పిల్లల భవిష్యత్తుపై ఆందోళన చెందుతూన్నరని ఆవేధన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పేపర్ లీకేజి జరిగిందన్నారు. ఈ విషయంలో బిజెపి నాయకుల పాత్ర ఉందని ఆరోపణలు రోజుకు రోజుకు పెరుగుతున్నాయన్నారు. మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాల హక్కులను కాలరాసే విదంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నిల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు పార్టీ క్యాక్రమం అనే క్లాసును సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పి.సోమయ్య బోధించారు. అనంతరం పార్టీ జిల్లా కర్తవ్యాల రిపోర్డును సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జురెడ్డి ప్రవేశపెట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, కోట గోపి చెరుకు ఏక లక్ష్మి, మండల కార్యదర్శి రణపంగా కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, వీరబోయిన రవి, చిన్నపంగా నరసయ్య, మండల కమిటి సభ్యులు నెమ్మాది లక్ష్మి, గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, గుర్రం గోపాల్‌రెడ్డి, కొండమీది రాములు, నెమ్మాది వీరయ్య, ఇరుగు రమేష్, దనియాకుల శీను, గోపాల్ దాసు, నాగయ్య, సిరిపంగి సోమన్న, బొమ్మిడిరెడ్డి గోపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక వద్ద నేలకూలిన విద్యుత్ స్తంభం

## భూమి మీదే విద్యుత్ తీగలు

## రాకపోకలు తీవ్ర అంతరాయం

పెన్‌పహాడ్,20జూన్,ప్రభాతవార్త:



గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో ఉన్న చెట్టును కొట్టివేయడంతో విద్యుత్ స్తంభంపై పడి నేల కూలి విద్యుత్ తీగలు నేలపై పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న సంఘటన మండలంలోని గాజుల మల్కాపురంలోని స్మశానవాటివ వద్ద చోటు చేసుకుంది. గత పది రోజుల క్రితం గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలంలో ఉన్న చెట్టును కొట్టివేయడంతో విద్యుత్ స్తంభంమీద పడి స్తంభం విరిగి నేలపై పడింది. దీంతో విద్యుత్ తీగలు భూమిపై అనుకుని ఉండటంతో స్మశానానికి వెళ్ళేవారికి రాకపోకలు జరిగించడంలో తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. ఇన్ని రోజుల అవుతున్నా విద్యుత్ అధికారులుకానీ చెట్టును కొట్టిన రైతుగానీ పట్టించుకోకపోవడం శోచనీయంగా మారింది. విద్యుత్ స్తంభాన్ని తొలగించి తీగలను తీసివేయకపోతే ఆ ఫీడర్‌కు వచ్చే విద్యుత్ సరఫరా వల్ల పెనుప్రమాదం పొంచి ఉండదని పలువురు రైతులు, గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఎవరి ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే స్తంభాన్ని తీసివేసి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లను తొలగించాలని కోరుతున్నారు.

# దాడులను నివారించాలని ఎంపీకి వినతి

ప్రభాతవార్త, సూర్యాపేట: గ్రామీణ వైద్యులపై ఇటీవల కాలంలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిర్వహిస్తున్న దాడులను నివారించాలని ఎలాంటి నోటీసులు లేకుండా దాడులు నిర్వహిస్తూ గ్రామీణ వైద్యాన్ని చిన్న భిన్నం చేస్తున్నారని ఈ విషయమై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ఆర్‌ఎంపీ అండ్ పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీ నరసయ్య, జనరల్ సెక్రెటరీ పోలిశెట్టి రాజేందర్‌లు కోరారు. ఈ మేరకు గురువారం సూర్యాపేటకు వచ్చిన నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ పాలనలో గ్రామీణ వైద్యులకు 1273 జీఓ ద్వారా ఇచ్చినప్పటికీ నేటి వరకు సర్టిఫికెట్లు అందజేయలేదన్నారు. తమకు ఎలాంటి ఆధారం లేకపోవడంతో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న డాక్టర్లను కూడా జాతీయ మెడికల్ కౌన్సిల్ వారు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిక్షణ పూర్తి చేసిన గ్రామీణ వైద్యులకు సర్టిఫికెట్స్ అందజేసి వారి వైద్య సేవలు యదాతదంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని గ్రామీణ వైద్యాన్ని నిర్లక్ష్యం చేయడం జాతీయ మెడికల్ కౌన్సిల్‌కు తగ్గదని దాదాపు 40వేలు పైచిలుకు వైద్యులు గ్రామాలను నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వీరిలో శిక్షణ పొందిన వారు 1100 మంది ఉన్నారని, వీరందరినీ కాపాడుతూ శిక్షణ పొందని మొగిలిన వారికి కూడా వారి వారి అర్హతలను బట్టి వయసును పరిగణలోకి తీసుకొని శిక్షణ పూర్తి చేసి గ్రామీణ వైద్యాన్ని బలోపేతం చేయాల్సిందిగా కోరారు. అందుకు ఎంపీ రఘువీరారెడ్డి సానుకూలంగా స్పందిస్తు ఈ విషయమై పార్లమెంటు సమావేశాల అనంతరం సంబంధిత మంత్రితో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉపాధ్యక్షులు రహమతుల్లా, ఎల్లె వెంకటేశ్వర్లు, బెల్లంకొండ దాంగే, చిలువేరు చంద్రయ్య, జరిపోతుల లక్ష్మణ్ గౌడ్, రాజబాబు రెడ్డి, ఎస్‌కె.నాగుల్ మీరా, ఎం.వెంకన్న, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

మోతె,20జూన్,ప్రభాతవార్త: కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు వరుసలో నిలుపుతామని ఎమ్మెల్యే పద్మావతి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎం.ఆశ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినా, ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల ఏర్పాటుతోపాటు అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మండలంలో రహదారుల అభివృద్ధికి 5 కోట్లు మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి మంజూరు చేశారని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. విద్యుత్ సమస్యలు చెప్పడానికి ఏఈ అందుబాటులో ఉండటంలేదని ఫోన్ చేసినా లిఫ్ట్ చేయదని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా ఫిర్యాదులు వచ్చాయని, మరోసారి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఏఈని హెచ్చరించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని మండల నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసిలు , సిబ్బందితో కలిసి మొ క్క లు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక, జడ్పీటిసి పు ల్లారావు, తహసీల్దార్ సంఘమిత్ర, ఎంపిడివో హరిసింగ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, ముదిరెడ్డి మద ుసూదన్‌రెడ్డి, ఎం.గురువారెడ్డి, నూకల మధుసూదన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.







## వైభవంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు జూన్ 20 ప్రభాతవార్త స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, సహస్రనామ అర్చనలు, హారతులు, పంచామృత అభి షేకములు, దైవ నామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొంకపాక శివ విష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, సురేంద్ర దశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి

నూతనకల్,20జూన్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మోడల్ స్కూల్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో వి లేకరుల సమావేశంలో పాల్గొని మా ట్లాడుతూ గత ప్రభుత్వాలకు ఈ మండల కేంద్రంలో గురుకు లాలు ,మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని అనేక దఫాలు విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని ,ఈ ప్రభుత్వమైన మోడల్, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ నా యకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రల పంపిణి సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి

నూతనకల్,20జూన్,ప్రభాతవార్త:



జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా 1నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు, విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రల పంపిణి సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగార్జున ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మాత్రలను పంపిణి చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కందాల దామో దర్‌రెడ్డి ,ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, మండల వైద్యాధికారి కీసర అశ్రితరెడ్డి, ఎంపిడివో సునీత, ఎంపివో శశికళ, ఎంఈవో రాములు నాయక్, నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్, పిహెచ్‌ఎన్ తారమ్మ, జ్యోతి, రాంబాబు, రాజేశ్వరి, రేణుక, పుష్ప, సరిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంధమల్ల పాల సంఘం చైర్మన్‌గా జక్కుల వెంకటేష్ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని మల్లికార్జున పాల సంఘం నూతన చైర్మన్‌గా జక్కుల వెంకటేశంను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ.. పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం నూతన చైర్మన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పిత్తిదారుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌ల ఇండ్ల స్థలాలపై కాలయాపన చేస్తున్న ప్రభుత్వం



ఆలేరు ప్రభాత్వవార్త:

జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, వెంటనే జర్నలిస్ట్‌ల ఇండ్ల స్థలాలతో పాటు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆలేరు మండల కమిటీ టీయూడబ్ల్యూజేహెచ్ 143 ఆలేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే భాను ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎన్నికల హడావిడిలో భాగంగా జర్నలిస్ట్‌లకు తూతూ మంత్రంగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి చేతులు దులిపేసుకుంది. కానంరగెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలతో పాటుగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ఒక అడుగు కూడా ముందు వేయలేదు. ఎంపీ ఎలక్షన్స్‌లో కూడా ఎలక్షన్ అయిపోగానే జర్నలిస్ట్‌ల సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చిన నేటి వరకు జర్నలిస్ట్‌ల సమస్యలు అలానే ఉన్నాయన్నారు. తక్షణమే జర్నలిస్ట్‌ల సమస్యలపై స్పందించి సమస్యలను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుండు మహేందర్, దూడల సాగర్, సీస సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల మందుల పంపిణీ

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో నులిపురుగుల జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆర్పీఆర్పీ, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మందులను మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల్లో నులిపురుగుల వల్ల అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. ఆకలి తగ్గడం, శారీరక ఎదుగుదల ఆగిపోవడం, రక్తహీనత, పోషకాహారలోపం, వ్యాధినిరోధక శక్తి వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఇట్టి వ్యాధి బారిన పడకుండా విధిగా పిల్లలు మాత్రలు వేసుకోవాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడు చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ సునీత, మంగమ్మ, ఏఎన్ఎం స్వరాజ్యలక్ష్మి, మాజీ పట్టణ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, ఆడెపు బాలస్వామి, మాజీ డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బెండోజోల్ మాత్రలతో నులి పురుగుల నిర్మూలన

### -తహసిల్దార్ శాంతి లాల్

మోటకొండూర్ ప్రభాతవార్త:



ఆల్బెండోజోల్ మాత్రలు ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాలు వయస్సు గల వారు ప్రతి ఒక్కరూ వేసుకోని మానవుల కడుపులో ఉన్న నులిపురుగుల నుండి రక్షించుకోవాలని సబ్ రిజిస్టర్, తహసిల్దార్ శాంతిలాల్ తెలిపారు. ఆయన గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1-19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ విజయ్, ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారి డాక్టర్ జయంత్‌లు మాట్లాడుతూ.. ఈ మాత్రలు వేసుకోవడం వలన పిల్లలకు ఉదరంలో ఉన్న నులిపురుగులు, నట్టలతో పాటు అన్ని పరాన్నజీవులు నశిస్తాయని, పిల్లలకు రక్తహీనత తగ్గి చదువులో చురుగ్గా ఉంటారని, మండల పరిధిలోని 21 ప్రభుత్వ, 3 ప్రైవేటు పాఠశాలలో పాటు 27 అంగన్వాడీ కేంద్రాల్లో 3060 మంది పిల్లలకు ఈ మాత్రలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, నర్సయ్య, కృష్ణారెడ్డి, సుగుణ, ధనమ్మ, మమత, సునీత, యాకయ్య, సందీప్ ఆశాలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో టాబ్లెట్ల పంపిణీకి ఎంపీపీ శ్రీకారం

రాజాపేట ప్రభాతవార్త:



ఆల్బెండజోలు మాత్రల పంపిణీ మండల వ్యాప్తంగా గురువారం ఆల్బెండజోలు మాత్రల పంపిణీ కార్యక్రమమును ఎంపీపీ గోపాగాని బాలమణి, తహసిల్దార్ దామోదర్లు పీహెచ్‌సిలో ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ.. ఈ మాత్రుల 1 - 19 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న పిల్లలకు అన్ని ప్రనభుత్వ, ప్రైవేట్ స్కూల్స్‌లో పంపిణీ చేయడబడుతుందన్నారు. ఈ మాత్రలు నులిపురుగుల నివారణ కోసం ఉపయోగ పడుతుయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజు, జయలక్ష్మి, సూపర్వైజర్ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, ఫార్మాస్టిక్ జానకిరామ్, ఎల్.టి.శ్రీకాంత్, అనిత తదితరులు ఉన్నారు.

## అంగట్లో సరుకుల్లా మారిన విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

### -చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖకారులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న చైతన్య హై స్కూల్స్‌లో పర్మిషన్ లేకుండా నోట్ బుక్స్, యూనిఫార్మ్స్, టై, బెల్టు, పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు అమ్ముతుండగా సమాచారం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు ధర్నా చేయడంతో స్పందించిన ఎంఈఓ సీజ్ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. విద్యను అంగట్లో సరుకుగా చేసుకుని, విద్య వ్యాపారంగా చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో, ప్రైవేటు పాఠశాలకు అడ్డు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారని, జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి పర్మిషన్ లేని పాఠశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, పట్టణ నాయకులు నేహాల్ భవాని శంకర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## చైర్మన్‌గా 22వ సారి బత్తుల నరేందర్ రెడ్డి ఎన్నిక

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రం శారాజిపేట గ్రామంలో మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ ఎన్నికలు గురువారం స్థానిక మదర్ డైరీ కార్యాలయంలో ఎన్నికల అధికారిగా పిన్నింటి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. నూతన చైర్మన్‌గా 22వ సారి బత్తుల నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి రైతుల అభివృద్ధికి నా వంత కృషి చేస్తానని, పాడి రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చేస్తానని, ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘం డైరెక్టర్లకు, పాల ఉత్పత్తిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన డైరెక్టర్లుగా మోరిగాడి ఉప్పలయ్య, బత్తుల నరేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి నూతన చైర్మన్, డైరెక్టర్‌లకు నియామక పత్రాలు అందజేశారు.

## చిట్టిమల్ల సంధ్యకు టీజీపీ సెట్‌లో రాష్ట్ర మొదటి ర్యాంక్

మోటకొండూర్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టీజీపీ సెట్ ఎంట్రన్స్ పరిక్షలో మోటకొండూర్ మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చిట్టిమల్ల సంధ్య రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించి సంధ్య పాఠశాల దశ నుంచి ఆటలపై ఆసక్తి చూపుతూ వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సహంతో క్రీడల్లో రాణించి అనేక పథకాలు సాధించారు. ప్రస్తుతం ఆలేరులోని వెంకట రమణ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న ఆమె ఇటీవల టిజీపీ సెట్ ప్రవేశ పరీక్షలో నైపుణ్యం చాటి మొదటి ర్యాంకు సాధించడం గొప్ప విషయం. భవిష్యత్తులో మంచి వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ, రాష్ట్ర దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ ఆటల్లో పథకాల సాధించాలని ఆకాంక్షిస్తున్నట్టుగా తల్లిదండ్రులు, గ్రామస్తులు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆమె ఇలా రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. చిట్టిమల్ల సంధ్య అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం వెంకటరమణ జూనియర్ కళాశాలతో పూర్తి చేసింది. ఆమె గతంలో అండర్ 14 విభాగంలో, అండర్ 19 విభాగంలో కూడా ఫుట్బాల్ పోటీల్లో జాతీయ స్థాయిలో పాల్గొన్నారు

## నేడు కోర్డు ఆవరణలో యోగా దినోత్సవ వేడుకలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైకోర్టు వారి ఆదేశానుసారం భువనగిరి కోర్టు ఆవరణలో శుక్రవారం ఉదయం 7 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవ అధికార కార్యదర్శి మాధవి లత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యప్రకమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్, రామచంద్ర, మిషన్ సంస్థ యోగా, ధ్యాన బోధకులు పాల్గొంటారు..

# ఘనంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**- 40 మంది రక్తదానం**

**- పలుచోట్ల కేక్ కటింగ్‌లు, స్వీట్ల పంపిణీ**

**- ప్రభుత్వ ఆస్పత్రిలో పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ**

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 20 ప్రభాతవార్త*






రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 62వ జన్మదిన వేడుకలు హుజూర్‌నగర్ పట్టణంలో పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని టౌన్‌హాల్ వద్ద కాంగ్రెస్ ఎస్టీసెల్, ఎస్‌వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అనంతరంహుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో 40 మంది నాయకులు, కార్యకర్తలు రక్తదానం నిర్వహించారు. అలాగే పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు జిప్సి అనాధాశ్రమంలో పిల్లలకు అన్నదానం, ఏరియా ఆస్పత్రిలో రోగులకు, గర్భిణీలకు పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. 11వ వార్డులో నాయకులు కేక్ కట్ చేసి వార్డు ప్రజలకు పంపిణీ చేశారు. మండలంలోని గోపాలపురంలో ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మైనార్టీ నాయకులు జాన్‌పహాడ్ వెళ్లి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి కోటాల్ది రూపాయలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యకర్తలకు, నాయకులకు ఏ సమస్య వచ్చినా స్పందించే నాయకుడు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని అన్నారు. ఆయనకు నిండునూరేళ్లు ఆయుష్షు భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకు లు ఎరగాని నాగన్నగౌడ్, కస్తాల శ్రావణ్‌కుమార్, తేజావత్ సైదులునాయక్, కుక్కల వెంకన్న,అట్లూరి హరిబాబు, గల్లా వెంకటేశ్వర్లు, సైదామేస్త్రి, రవినాయక్, ఇట్టిమళ్ల బెంజిమన్, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, జక్కుల వీరయ్య, చిట్యాల అమర్‌నాద్‌రెడ్డి, పోతుల జ్ఞానయ్య, భూక్య మంజునాయక్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, పాశం రామరాజు, చప్పిడి సావిత్రి, బెల్లంకొండ గురవయ్య, ముశం సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కడపు మహేష్‌గౌడ్, ఆవుల హరి కృష్ణ, బెల్లంకొండ మోహన రంగా, సరికొండ గణపతిరాజు, చక్రాల పవన్, చింతిర్యాల నాగయ్య, కస్తాల ముత్తయ్య, మేళ్లచెరువు ముక్కంటి, కందుకూరి రాము, కస్తాల శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రామ్ అధికారి జయ**

*నేరేడుచర్ల జూన్ 20 ప్రభాతవార్త*



నులి పురుగుల వల్ల పిల్లలల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వాటిని నివారించినపుడే చిన్నారులు ఆరోగ్యంగా జీవిస్తారని జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జయ అన్నారు. నులి పురుగుల నివారణ దినోత్సవంలో బాగంగా గురువారం స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు మునిసిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్‌తో కలిసి అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులి పురుగుల వల్ల పిల్లలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని, ముఖ్యంగా రక్తహీనత, పోషకాహార లోపం బారిన పడతారన్నారు. బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, అతిసారం, మలంలో రక్తం, వ్యాధి నిరోధకశక్తి తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. 400 మి.గ్రా. అల్బెండోజోల్ మాత్రలను ప్రతి విద్యార్థి భోజనం చేసిన తర్వాత బాగా నమిలి మింగాలని, దీనివల్ల కడుపులో అన్ని రకాల పరాన్న జీవులు చనిపోతాయన్నారు. 5 నుంచి 18 వయసు ఉన్న వారంతా ప్రతి 6నెలలకొకసారి అల్బెండ జోల్ మాత్రలను వేసుకోవడం ఎంతో ఉత్తమం అని సూచించారు. ఖాళీ కడుపుతో ఈ మాత్రలు వేసుకోకూడదని, బోజనానికి ముందు, మల విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి పున్న నాగిని, మున్సిపల్ కమీషనర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, సిహెచ్‌వో శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ శ్యాంసుందర్‌రెడ్డి, నర్సయ్య, సునిత, పాఠశాల ప్రదానోపాద్యాయులు బట్టు మధు పాల్గొన్నారు. శాంతినగర్ మున్సిపాల్టీ పరిధిలోని శాంతినగర్ ప్రాధమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ, ఉపాద్యాయురాలు మసీదాబేగం, ఆశావర్కర్ కొదమగుండ్ల రాజ్యం, లయన్స్‌క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు గుండ్రెడ్డి సైదిరెడ్డి, చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**- మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో కేక్ కటింగ్**

**- 2 వేల మందికి అన్నదానం**

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 62వ జన్మదిన వేడుకలను 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 6వ వార్డులోని స్థానిక ముత్యాలమ్మ తల్లి దేవస్థానం వద్ద అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపి అనంతరం కేక్ కట్ చేసి 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తూ హుజూర్‌నగర్‌ను ఆదర్శ మున్సిపాల్టీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆయురారోగ్యాలను భగవంతుడు సంపూర్ణంగా ఇవ్వాలని, అదేవిధంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మున్ముందు ఉన్నత పదవులు చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, గెల్లి రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరుణ్ కుమార్ దేశ్‌ముఖ్, ఎరగాని నాగన్న గౌడ్, చింతకాయల రాము, జక్కుల మల్లయ్య, కస్తాల శ్రావణ్‌కుమార్, అట్లూరి హరిబాబు, కుంట సైదులు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, జక్కుల వీరయ్య, ముడెం గోపిరెడ్డి, చామకూరి మధు, రవినాయక్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త



# ఘనంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**- శ్రీస్వయంభు శివలింగం సన్నిధిన రుద్రాభిషేకములు**

*మేళ్లచెరువు జూన్ 20 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో గరువారం తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖమంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. శ్రీస్వయంభు శివపార్వతుల సన్నిధిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి గోత్ర నామాలతో ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, పంచామృత అభిషేకములు, విశేష అర్చనలు, పూజలు జరిపించారు. ఉత్తమ్ సారధ్యంలో హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాలు దినదినాభివృద్ధి చెందాలని, పాడి పంటలు పుష్కలంగా లభించాలని స్వామివారిని, అమ్మవారిని ప్రార్ధించారు. ఈ కార్యక్రమా ల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కాకునూరు భాస్కర్‌రెడ్డి, ఓరుగంటి నర్సింహారావు, ఇరిగెల రామకృష్ణారెడ్డి, గజ్జెల శంకరరెడ్డి, మోదాల కొండారెడ్డి, కమతం శ్రీనివాసరావు, సుంకరబోయిన చందర్‌రావు, ముడెం వెంకట రాంరెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 20 ప్రభాతవార్త*



నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలతోపాటు ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో విద్యార్థులకు ఆర్.బి.ఎస్.కె టీం ఆధ్వర్యంలో ఆలబ్ండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు నాగేందర్, పుష్పలతలు మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయసు వరకు ఆల్బండజోల్ మాత్రలు తీసుకోవచ్చుని అన్నారు. కడుపులో నులి పురుగలు ఉండటం వల్ల పిల్లల్లో ఎదుగుదల ఉండదని. అనారోగ్య బారిన పడతారని తెలిపారు. రౌండ్‌వార్మ్, విఫ్ వార్మ్, హుక్ వార్మ్ అనే నులి పురుగులు మట్టిలో ఆడుకున్నపుడు గోళ్లను నోటితో కొరికేటప్పుడు అవి పిల్లల ప్రేగుల్లో ప్రవేశించి పోషకాహారం పిల్లలకు అందకుండా చేస్తాయన్నారు. దీనివల్ల పిల్లల్లో రక్తహీనత పెరగడమే కాకుండా ఎదుగుదల, చురుకుతనం తగ్గుతుందన్నారు. ఈ ఆల్బండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల కడుపులో నులి పురుగులు చనిపోతాయన్నారు. విద్యార్థులు తరుచు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, ఆటలు ఆడుకునేటప్పుడు పాదరక్షలు ధరించాలని, వేడిగా ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈనెల 27న మాపప్ డే నిర్వహించి ప్రతి ఒక్కరికి ఈ మాత్రలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె డాక్టర్ మంగ, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, లలిత, ఫార్మసిస్ట్ ఆదిశంకర్, ఏఎన్‌ఎం వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు వినోద, మాలతి తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో పవన్ కళ్యాణ్ అభిమానుల అన్నదానం

గరిడేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం గరిడేపల్లి సాయిబాబా ఆలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. నేరేడుచర్ల, గరిడేపల్లి జనసైనికుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో చేపట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన హుజుర్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జీ సరికొప్పుల నాగేశ్వరరావు మాట్లాడుతు ఎమ్మెల్యే ఎన్నికల్లో పిఠాపురం ప్రజలు బ్రహ్మరథం పట్టారని, జనసేన అధినే పవన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. పేదలకోసం, అట్టడుగు వర్గాల కోసం నిరంతరం తపించే వ్యక్తిత్వం ఉన్న పవన్‌కు అతి ముఖ్యమైన శాఖలు పొందడంతో ప్రజలకు మెరుగైన సేవలందించే అవకాశం దక్కిందని తెలిపారు. మొదట అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నేరేడుచర్ల, గరిడేపల్లి జనసైనికులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఆలయ



నిర్వాహకులు రవిబాబు, నేరేడుచర్ల మండల జనసైనికులు కొమ్మరాజు శ్రీను, అనిల్‌నాయుడు, చందు, సాయిచరణ్, సాయి,వాసునాయుడు, ప్రసాద్, భాను, గరిడేపల్లి జనసైనికులు నర్సింహాచారి, నరేష్, సతీష్, కరుణాకర్,శివ, అంజి, వీరబాబు,ముచ్చర్ల సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పేరుతో దోచేస్తున్నారు, రాపోలు నవీన్

గరిడేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో కాలం వెళ్లదీస్తుందని బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు రాపోలు నవీన్‌కుమార్ ఆరోపించారు. గరిడేపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ప్రజాపాలన పేరుతో ఆర్బాటంగా దరఖాస్తులు సేకరించిన ప్రభుత్వం అనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులకు వీలుగా ఎడిట్ ఆప్షన్ ఇచ్చినట్లు ప్రకటనలు ఇస్తున్నారని, తీరా ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్లి ఆరా తీస్తే అలాంటిది ఏమిలేదని సంబంధిత అధికారులు తెలపటంతో ప్రభుత్వం ప్రకటనల్లో వాస్తవంలేదన్నారు. అధికారంలోకి వచ్చి ఆరునెలలయినా ప్రజా పాలన అనే పేరుతో రోజుకో మంత్రి, ఎమ్మెల్యేలు దోచుకోవటం తప్ప ప్రజలకు చేసిందేమిలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలకులు రోజుకొకరు ఏదో ఒక స్కాం చేస్తు



దోచుకోవటం మొదలు పెట్టారని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులకు ఎడిట్ ఆప్షన్ అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

గరిడేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త

మండలంలోని కీతవారిగూడెంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో హుజుర్‌నగర్ నియోజకవర్గమే కాకుండ రాష్ట్రం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని సంఘం ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ తెలిపారు. నీటి పారుదల రంగం, పౌరసరఫరాల శాఖలు రెండు కూడా ప్రజాభివృద్ధికి దగ్గరగా ఉంటాయిని ఈరెండు శాఖలు ఉత్తమ్‌కు దక్కటం ద్వారా రైతులకు, ప్రజలకు, నిరుపేదలకు ఎంతో ప్రయోజనం చేకూరే అవకాశం ఏర్పడిందన్నారు. సాగు నీరందని రైతాంగానికి ఎత్తిపోతల పథకాల ద్వారా వ్యవసాయ సాగు పెంచాలని తద్వారా రైతులకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఎత్తిపోతల పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు కృషి



చేస్తున్నారని తెలిపారు. మొదట మంత్రి ఉత్తమ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో సంఘం డైరక్టర్లు మంగళగిరి కృష్ణ, బానోతు సైదులు, చెనగాని సొంబయ్య, మాజి డైరక్టర్ దొంతిరెడ్డి బిక్షంరెడ్డి, పెండెం వీరస్వామి, రేక వెంకటనర్సు, కీత వెంకటేశ్వర్లు, ఎస్‌కె మీరా, సైదా హుస్సేన్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల మాత్రలు ప్రతి ఒక్క విద్యార్థి వేసుకోవాలి

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్

తిరుమలగిరి సాగర్, జూన్ 20,



ప్రభాతవార్తః నులి పురుగుల మాత్రలు ప్రతి ఒక్క విద్యార్థి వేసుకోవాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సమక్షంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పల్లె దావఖాన డాక్టర్ మంజుల విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నులి పురుగుల మాత్రలు



వేసుకోవడం వలన విద్యార్థులు చురుగ్గా ఉంటారన్నారు. మాత్రలు వేసుకోవడం ద్వారా రక్తహీనత నివారించవచ్చన్నారు. అదేవిధంగా విద్యార్థుల ఎదుగుదలతో పాటు బరువు పెరుగుతారన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, ఆశావర్కర్ యల్లమ్మ, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

**- జాల్‌తండాలో..**

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం జాల్‌తండాలో నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జటావత్ వీరమ్మ, అశావర్కర్ జటావత్ నాను తదితరులు ఉన్నారు.

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**- గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్**

తిరుమలగిరి సాగర్, జూన్ 20, ప్రభాతవార్త:



ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నోట్ పుస్తకాలు, ఉచిత యూనిఫామ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ సిహెచ్ రజిత, ఉపాధ్యాయులు నోవా, రెడ్యానాయక్, పార్వతమ్మ, భాను, మధు, రాయల్‌కుమారి, శ్రీధర్‌రెడ్డి, మోతీలాల్, వెంకటేశ్వర్లు, సునిత, శేఖర్‌రెడ్డి, పాషా తదితరులు ఉన్నారు.

# సనాతన ధర్మాలను ఆచరిద్దాం

త్రిపురారం,20జూన్,(ప్రభాతవార్త:



మానవాళి మనుగడ,లోక కళ్యాణార్థం అన్ని మతాల సారాంశాన్ని సమ్మిళితం చేసుకుని ఆధ్యాత్మికతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవడంలో సనాతన ధర్మాలను తప్పకుండా ఆచరిద్దామని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని బొర్రాయిపాలెంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో మాజి మంత్రి తన తండ్రి కుందూరు జానారెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక‌న,ఎంపిపి అనుముల పాండమ్మ,జడ్పీటిసి ధానవత్ భారతిలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన పురాతన దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు వేదపండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. సీఎల్పీ మాజి నేత జానారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అంతకుముందు ఆయనను ఆలయ మర్యాదలతో దేవస్థాన పాలక మండలి సభ్యులు,ఆలయ పూజారి సంజయ్ త్రిపాఠి ఘనంగా స్వాగతం పలికి శాలువాలు,శేషవస్త్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలోమండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్,తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి మాజి ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి,నాయకులు అనంతరెడ్డి,భారతరెడ్డి, మైలారుసెట్టి సైదయ్య,పద్మ,గుండ్లపల్లి వెంకటరెడ్డి,మాదా ధనలక్ష్మి,బచ్చు సాంబయ్య, తదితరులు ఉన్నారు.

# ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.ధనుంజయనాయుడు

నేరేడుచర్ల జూన్ 20 ప్రభాతవార్త

పెరిగిపోతున్న ధరలను నియంత్రించడంలో కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.ధనుంజయనాయుడు ఆరోపించారు. గురువారం స్థానిక కూరగాయల మార్కెట్‌ను సిపిఐ బృందం ఆధ్వర్యంలో సందర్శించి కూరగాయల ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజు పెరుగుతున ్న కూరగాయల ధరలతో సామాన్యులు బతకలేని పరిస్తితి ఏర్పడుతుందని, గత వారం క్రితం టమాట ధర రూ.30 నుంచి రూ.50లు ఉంటే ప్రస్తుతం రూ.100కు చేరిందన్నారు. ఇదేవిధంగా అన్ని కూరగాయల దరలు విపరీతంగా పెరిగాయని, బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న కూరగాయలను అరికట్టి కూరగాయల ధరలను నియ ంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకులు కామరాజు వెంకట్, సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవింద్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మ(రి నాగేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, రామస్వామి, మట్టయ్య, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

మఠంపల్లి జూన్ 20 ప్రభాతవార్త



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలవ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి పలువురు కాం గ్రెస్ నాయకులుశుభాకాంక్షలు తెలిపారు. మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వెంట బిసి సంఘాల ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో బిసి గౌడ్ సంఘం అద్యక్షులు వల్లపుదాసు మహేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగుల్‌మీరా, వల్లపుదాసు సతీష్ గౌడ్, సోదాసాత్ కోటేష్, భూక్య నగేష్, బోగాల విజయసింహారెడ్డి, రామకృష్ణ గౌడ్, సాయి గౌడ్, లింగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల దినోత్సవం

పెన్‌పహాడ్,20జూన్,ప్రభాతవార్త:

జాతీయ నులి పురుగుల దినోత్స వం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్థానిక వైద్యాధికారి ప్రవంతి ఆధ్వర్యంలో గురువారం అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్‌కు రాని విద్యార్థులకు ఈ నెల 27న మ్యాప్ ఆఫ్ కార్యక్రమంలో మాత్రలను వేయడం జరుగుతుందన్నారు.1,2 సంవత్స రాల పిల్లలకు హాఫ్ టాబ్లెట్, 2-19 సంవత్స రాల వయసువారికి 1 టాబ్లెట్ వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు,ఎంఈవో నకిరేకంటి రవి, ఎంపివో నరేష్,హెచ్ఈవో చంద్రశేఖర్‌రాజు, హెచ్ఎస్ఎం,ఎస్ఎస్ ఎఫ్,ఏఎన్ఎం వీరమ్మ, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయండి

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపాలిటీలో 30 పడకల ఆసుపత్రి, శవపరీక్ష కేంద్రంను మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరా రాజనర్సి ంహాను తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామ్యేలు కోరారు. గురువారం హైద్రాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సామ్యేలు వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉత్తమ్ జన్మదినం సందర్భంగా మొక్కలు పంపిణీ

చింతలపాలెం జూన్ 20 ప్రభాతవార్త



మండలపరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇం ద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక ్కరు మొక ్కలను బాధ్యతాయుతంగా పెంచి సంరక్షించాలని ఒక్కొక్కరికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరాలకొండారెడ్డి, నాగేశ్వరరావు, బాలచంద్రుడు, సురేందర్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, సోమయ ్య, లక్ష్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూన్ 20 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించాలి

మేళ్లచెరువు జూన్ 20 ప్రభాతవార్త

వేపలమాదారం గ్రామంలో గురువారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. ముఖ్యంగా పత్తి, మిర్చి, వరి రైతులు విత్తనముల ఎంపికలో అనేక జాగ్రత్తలు పాటించి నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకున్నపుడే అధిక దిగుబడులను సాధించే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయశాఖ నుంచి లైసెన్స్ పొందిన డీలర్ దుకాణముల నుంచే విత్తనాలు ఖ రీదు చేయాలని, వెంటనే బిల్లులు పొందాలని, అట్టి బిల్లులను పంటలు చేతికొచ్చేంత వరకు దాచి ఉంచాలన్నారు. జీలుగు, పిల్లిపెసర, పలు రకాల పచ్చిరొట్ట ఎరువులను భూమికి ఉపయోగించాలని, దీంతోపాటు పశువుల ఎరువులు, గొర్రెల, మేకల పెంటల ఎరువులు భూమిలో కలిపి దున్నినట్లయితే భూసారం పెరుగుతుందని, ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గుతుందని అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఎప్పటికపుడు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. రైతులందరికీ వ్యవసాయశాఖ సిబ్బంది ప్రతి నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలోస్థానిక ప్రజా ప్రతినిధులు, రైతుల సంఘాల నాయకులు, వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 20 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం హుజూర్‌నగర్ మండలపరిధిలోని లింగగిరి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల వైదా ్యధికారి పుష్పలత ఆల్బండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్స రాల వయసు వరకు ఆల్బండజోల్ మాత్రలు తీసుకోవచ్చని అన్నారు. విద్యారు ్థలు తరుచు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, ఆటలు ఆడుకునేటప్పుడు పాదరక్షలు ధరించాలని, వేడిగా ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల రామకృష్ణ, ఉపాద్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుడు, మాజీ వార్డు మెంబర్ మృతి

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 20 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం గ్రామ సిపిఎం సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు గరిడేపల్లి వెంకన్న గత రాత్రి అనారోగ్యంతో మృతి చెంద ాడు. ఆయనకు భార్య, ఇద్దరు కువ ారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన భౌతిక కాయాన్ని మాజీ సర ్పంచ్ శాసనాల నాగసైదయ్య, ఎంపిటిసి చీకూరి రాజారావు, న్యాయ ావాది కాల్వ శ్రీనివ ాసరా వుతోపాటు గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు సందర్శించి పూలమాలలువేసి ఘనంగా నివాళ ులరి ్పంచారు. వారి కుటుంబ సభ ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# పెంచికల్‌దిన్న ఊరచెరువు సర్వే

నేరేడుచర్ల జూన్ 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలోని ఊరచెరువు ఆక్రమణకు గురవుతుందని పలువురు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు, తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం తహసిల్దార్ సైదులు ఆదేశాల మేరకు మండల సర్వేయర్ గాయ త్రి, ఇరిగేషన్ ఏఈ రాజేశ్వరి పర్యవేక్షణలో రెవిన్యూ మ్యాప్ ద్వారా చెరువు సర్వే చేసిహద్దులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఇంజమూరి వెంకటయ ్య, వెంకటకృష్ణ, మట ్టయ్య, పసుపులేటి నర్సి ంహారావు, బాలకృష్ణ, భార్గవ్, సైదులు, రాంబాబు,నాగయ్య, శ్రీను, స్వాములు, అరుణ్, రవి, హుస్సే న్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలి

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్






**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 20 :** జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది అందరూ కలిసి సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి ఫిర్యాదుదారుని సమస్యను చట్ట పరిధిలో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధితులకు అండగా ఉంటూ సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటూ పోలీసు శాఖపైన ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కల్పించే విధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ .. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చట్టవ్యతిరేక కర్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, సమర్ధవంతంగా సేవలు అందజేస్తూ సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. డయల్ 100పై ఏదైనా సమాచారం వస్తే వెంటనే అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా పెడుతూ పగలు, రాత్రి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పీడీఎస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, యస్బీ డీఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సైబర్ క్రైం డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**ప్రభాతవార్త ప్రతినిధి, నల్గొండ జూన్ 20 :** నల్గొండ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్, టూ టౌన్ పోలీసు స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది పనితీరు, వారి సమస్యలపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీసు స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకాలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ .. పోలీసు స్టేషన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని క్రైం రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎస్బీ డీఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి, టౌన్ సీఐలు సత్యనారాయణ, 2 టౌన్ సీఐ డేనియల్ కుమార్, ఎస్బీ సీఐ రాఘవరావు, ఎస్సైలు నాగరాజు, సందీప్‌రెడ్డి, శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ఉత్తమ్ జన్మదిన సంబరాలు

*నేరేడుచర్ల జూన్ 20 ప్రభాతవార్త*



- మోతీలాల్ గోపాల్‌ల ఆధ్వర్యంలో జన్మదిన ఉత్సవాలు
- కసూర్తిబా విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ
- జాన్‌పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు

రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన సంబరాలు పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్ నాయక్‌ల ఆధ్వర్యంలో అంబరాన్నంటాయి. గురువారం జిల్లా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకల సందర్భంగా మోతీలాల్,గోపాల్‌ల ఆధ్వర్యంలో పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి మండల కేంద్రంలోని కస్తూరి బా పాఠశాలలో విద్యార్థినిలతోకలిసి జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం అదే పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 220 మంది నిరుపేద విద్యార్థినిలకు రూ.75 వేల విలువైన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిరుపేదల పెన్నిధి అని, మనసున్న మహారాజు అని కొనియాడారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు కావలసిన అవసరాలను గుర్తించి, ప్రజలు అడగకుండానే నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించే మనసున్న మహారాజు అని పేర్కొన్నారు. ప్రజలంటే ప్రేమ, అభిమానం కలిగిన ఉదాత్తమైన గుణాలు కలిగిన మహానేత ఉత్తమ్ అని ప్రశంసించారు. చంద్రుడికి ఓ నూలు పోగులాగా ఆయన జన్మదిన వేడుకలను ప్రజల, విద్యార్థినిల మధ్య ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఉత్తమ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంతోపాటు పాలకవీడు మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.వి. సుబ్బారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి నిమానాయక్, వైస్ ఎంపిపి పిన్నెల్లి ఉపేందర్, బెట్టెతండ, పాలకవీడు మాజీ సర్పంచ్‌లు మోతీలాల్ నాయక్, బూచిపల్లి వెంకటరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, సైదులు, నాగరాజు, నాగయ్య, సుబ్బుగౌడ్, నాగేశ్వరరావు, సందీప్, రాము, మదునాయక్, శ్రీకాంత్, శేషు పాల్గొన్నారు.





# అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చి చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కనీస వసతులకు సంబంధించిన పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. గురువారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన కనీస వసతుల పనులను సమీక్షించారు. జిల్లాలో 532 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టి 350 పాఠశాలల్లో కనీస వసతులైన త్రాగునీరు, మైనర్ రిపేర్లు, టాయ్లెట్స్ మరమ్మత్తులు, విద్యుత్ పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని, మిగిలిన పాఠశాలల్లో వచ్చే పది రోజుల్లో పనులు పూర్తి కావాలని ఆదేశించారు. పాఠశాలల పనుల ప్రాముఖ్యతను గుర్తించిన ఎన్నికల కమీషన్ పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆదర్శ పాఠశాలల కనీస వసతుల పనులకు ప్రత్యేక అనుమతినిచ్చిందని గుర్తు చేస్తూ, ఇంతటి ప్రాముఖ్యత కలిగిన కనీస వసతులను నాణ్యతతో పూర్తి చేయాఆలని, నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రామలను విజయవంతంగా పూర్తి చేయాలని, పనులు కాని చోట ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, టీజీఈడబ్ల్యూ ఐడిసి శాఖల ఇంజనీర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల విద్యాధికారులు, మండల నోడల్ ఆఫీసర్లు సమన్వయంతో క్షేత్రస్తాయిలో పూర్తయిన పనుల క్వాలిటీ చెక్ చేసి సరిగా లేని చోట తిరిగి సరి చేయాలని, అలాగే వర్షా కాలం కాబట్టి గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పాఠశాలల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పాఠశాలల పరిసరాలను పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో కిచెన్, టాయ్లెట్స్ తదితర చోట్ల వర్షాల వలన జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధులు, అతిసార తదితర వ్యాధుల పట్ల ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకునేలా విద్యాశాఖ అధికారి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ధరణి ధరఖాస్తుల పరిష్కారంలో జాగ్రత్తగా ఉండాలి

## రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 20 :**గురువారం ఆయన కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ధరణి సమస్యలపై కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంఇతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మిస్సింగ్ సర్వే నెంబర్స్, పెండింగ్ మ్యుటేషన్స్, కోర్టు కేసులు, తదితర అంశాలపై వచ్చిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఏ మాడ్యూల్ వచ్చినప్పుడు ఏ అంశాలను పరిశీలన చేయాలని అనే విషాలను రిమార్క్బ తప్పులు లేకుండా రాయాలన్నారు. సమస్యలు ఎక్కడున్నాయో గుర్తించి చెక్ లిస్టులో పొందుపరచాలని సూచించారు. ధరణి సమస్యల పరిష్కారంలో ఏ అనుమానం వచ్చినా తాము అందుబాటులో ఉంటామని, జాగ్రత్తగా, క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు సత్వర పరిష్కారం అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టరేట్‌లోని విభాగాల అధిపతులు, సిబ్బంది హాజరయ్యారు.